నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## ప్రకాశం | బాపట్ల








## జిల్లాకొచ్చిన హైకోర్టు జడ్జి శ్రీనివాసరెడ్డికి స్వాగతం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : శనివారం ఒంగోలుకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హై కోర్టు జడ్జి, ప్రకాశం జిల్లా కోర్టు అడ్మినిస్ట్రేటివ్ జడ్జి శ్రీనివాసరెడ్డికి జిల్లా జడ్జి ఏ.భారతి, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సాదర స్వాగతం పలికారు. స్థానిక ఎన్ఎస్‌పి అతిథి గృహం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పలు విషయాలపై చర్చించారు.

# సైలెంట్‌గా చేశాం?!

భారీ మెజార్టీలు అధికార పార్టీ ప్రజాప్రతినిధులకు తలనొప్పులుగా మారాయి.. గత ఐదేళ్లలో కనిపించని ముఖాలు మేము

తెలుగుదేశం పార్టీకి సైలెంట్‌గా చేశామని ముందుకు వస్తున్నాయి.. టిడిపి కోసం నిరంతరం శ్రమించి కేసులను ఎదుర్కొన్న వారు వెనుకబడిపోయారు.. 10 వేలు జేబులో వేసుకొని ఫ్లెక్సీలు కట్టి నకిలీ నాయకులు తెరపైకి వస్తున్నారు.. టిడిపి అధికారంలో ఉండటంతో ఎన్నికల వరకు వైకాపాలో ఉన్న వ్యక్తులు కులం, వర్గం, డబ్బుతో అధికార పార్టీ పంచన చేరిపోతున్నారు.. అసలు వీరంతా ఎవరని ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తులకు సైతం అంతు చిక్కడం లేదు.



- టిడిపిలోకి నకిలీ నాయకులు
- నిజమైన టిడిపి వర్గీయులకు అన్యాయం
- ఎమ్మెల్యేలకు తలనొప్పిగా కొత్త ముఖాల రాక
- ఫ్లెక్సీలతో ఊదరగొడుతున్న అవకాశవాదులు
- అసలైన పార్టీ నేతలకు స్థానం ఎక్కడో?
- చంద్రబాబు అరెస్టు సమయంలో కనిపించని వారికే నేడు జిల్లాలో అధిక ప్రయోజనాలు
- ధనం, కులం, వర్గం వారీగా ద్వితీయశ్రేణి నాయకుల ద్వారా ఎమ్మెల్యేల పంచకు వంచకులు
- అప్రమత్తంగా లేకుంటే నష్టమంటున్న సీనియర్లు
- అంతుచిక్కని విధంగా ఎవరీ వ్యక్తులు

సూర్యప్రతినిధి, ఒంగోలు

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులుగా గెలుపొందిన వారికి కొత్త చిక్కులు తప్పడం లేదు. ఎన్నికల వరకు తమ వైపు వచ్చేందుకు నానా యాగీ చేసి దూరంగా ఉన్న వారు నేడు కొత్త ముసుగులో పార్టీలోకి జొరబడుతుండటంతో అసలైన పార్టీ వర్గీయులకు అన్యాయం తప్పడం లేదు. తెలుగుదేశం పార్టీ అధికారంలో లేని సమయంలో పార్టీని కాపాడుకుంటూ, పార్టీ అధిష్టానం ఇచ్చిన ఆదేశాల మేరు రోడ్లపైకి వచ్చి నిరసనలు, ధర్నాలు నిర్వహించారు. పోలీసులతో అవమానాలు, లాఠీదెబ్బలు తిన్నారు. చివరగా చంద్రబాబు అరెస్టు సమయంలో రోడ్డుపైకి వచ్చి సుమారు 52 రోజుల పాటు కుటుంబాలను వదిలి నిరసన కార్యక్రమాలు ఆందోళనలో పాల్గొన్నారు. కానీ పరిస్థితి మారింది ఇప్పుడు తొలి నుంచి టిడిపి కోసం కష్టపడిన వారి కంటే లాబీయింగ్ ద్వారా పార్టీలోకి వచ్చిన వారు ముఖ్య నాయకులు, అధినాయకుల వద్ద తిష్ట వేస్తుండటంతో జిల్లాలో అసలైన టిడిపి వర్గీయులు దూరమయ్యే పరిస్థితి నెలకొంది. ఎన్నికల వరకు వైకాపాతో అంటకాగిన వారు ఇప్పుడు పార్టీతో కానీ ఆ నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలిచే విషయంలో ఏ మాత్రం ప్రమేయం లేకపోయినా ఇప్పుడు 10 వేలు ఖర్చు చేసేసి

మిగతా 3లో



## ఉద్యోగులు బాధ్యతతో మెలగాలి

ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరువ కావాలి

సచివాలయ సిబ్బంది రికార్డులను సక్రమంగా నిర్వహించాలి

వల్లూరు గ్రామ సచివాలయం ఆకస్మిక తనిఖీలో మంత్రి స్వామి

టంగుటూరు, మేజర్‌న్యూస్ : గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది రికార్డులు సక్రమంగా నిర్వహించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శనివారం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం వల్లూరు గ్రామ సచివాలయంలో మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అటెండెన్స్ రికార్డ్‌తో పాటు పలు రికార్డులు పరిశీలించారు. సచివాలయానికి సేవల నిమిత్తం ప్రతిరోజు ఎంత మంది వస్తున్నారు, వారికి అందిస్తున్న సేవల వివరాలు సిబ్బందిని అడిగి మంత్రి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సచివాలయ రికార్డులు, క్యాష్ బుక్కులు మండల స్థాయి అధికారులు ఎవరూ తనిఖీ చేయడం లేదన్నారు. సిబ్బంది అందరూ రికార్డులు సక్రమంగా నమోదు చేయాలని, జనన, మరణ వివరాలతో పాటు గ్రామంలో కొత్తగా వివాహమైన వారి వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. సిబ్బంది పనితీరు మెరుగు పరచుకోవాలని మంత్రి సూచించారు. తాత్కాలిక సదరం సర్టిఫికెట్లతో పింఛన్ తీసుకుంటున్న లబ్ధిదారులు, కాలపరిమితి అయిపోయిన వెంటనే పర్మినెంట్ సర్టిఫికెట్ తెచ్చుకోవాలని, పర్మినెంట్ సర్టిఫికెట్

మిగతా 3లో





## వసతి గృహంలో బాలికను గుట్టుగా తరలింపు

రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణంలోని ఎస్సీ-2 బాలికల వసతి గృహంలో ఎనిమిదవ తరగతి చదువుతున్న బాలికను స్థానిక హాస్టల్‌లో పనిచేస్తున్న ఆయా ద్వారా గుర్తుతెలియని వ్యక్తి తరలించే ప్రయత్నంలో బాలిక తెలివిగా వ్యవహరించి స్థానికుల సహాయంతో మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల పోలీస్ స్టేషనుకు క్షేమంగా చేరుకుంది. వివరాల్లోకి వెళితే... రేపల్లె పట్టణం ఎస్సీ బాలిక రెండో వసతి గృహంలో మంగళగిరి నియోజకవర్గం నిడమర్రు గ్రామానికి చెందిన కాకర్లమూడి సీయోను కుమారి ఎనిమిదో తరగతి చదువుతుంది. హాస్టల్ వార్డెన్ లక్ష్మీ ప్రసన్న, ఆయా లక్ష్మికి తెలిసిన ఓ వ్యక్తి తరచుగా హాస్టల్‌కు వస్తూ లక్ష్మి సాయంతో ఆడపిల్లలను అతని వెంట తీసుకువెళ్లడం జరుగుతుందని బాలిక తెలియజేసింది. ఇప్పటికీ ఇద్దరు

మిగతా 3లో

సిబ్బంది సహాయంతో ఓ వ్యక్తి ద్విచక్రవాహనంపై తీసుకెళ్లిన వైనం

రేపల్లె ఎస్సీ-2 బాలికల వసతిగృహంలో ఘటన

పెద్ద కొండూరు వద్ద తప్పించుకున్న బాలిక

బాలికను దుగ్గిరాల పోలీసులకు అప్పగించిన గ్రామస్థులు

వసతిగృహాన్ని పరిశీలించిన రేపల్లె ఆర్డీవో హేలాషారోన్

వార్డెన్, ఆయాను విధుల నుంచి తొలగించాలని ఆదేశాలు

## వేడెక్కిన ముండ్లమూరు రాజకీయం

పదికి పెరిగిన టిడిపి సభ్యుల బలం - భారీ బందోబస్తు మధ్య సమావేశం



దర్శి, మేజర్‌న్యూస్: ముండ్లమూరు మండల రాజకీయం వేడెక్కింది. ప్రస్తుత ఎంపిపిని దించేందుకు టిడిపి వర్గీయులు పావులు కడుపుతున్నారు. మండలంలో మొత్తం 16 ఎంపిటిసి లు ఉన్నాయి. అందులో 10 ఎంపిటిసి స్థానాలను వైసిపీ గెలవగా నాలుగు స్థానాలలో టిడిపి గెలవగా ఒక స్థానంలో బిజెపి విజయం సాధించింది. ఎన్నికల ముందు బిజెపి సభ్యుడు వైసిపీ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో వైసిపీ బలం 11కి చేరింది. దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో ఆరుగురు యంపిటిసి లు వైసిపీ వీడి టిడిపిలో చేరారు. దీంతో టిడిపి సభ్యులు బలం 10కి చేరింది. మండల సర్వ సభ్య సమావేశం ఆదివారం జరగనుంది. సమావేశంలో మాట్లాడాల్సిన దానిపై టిడిపి సభ్యులు చర్చలు మొదలు పెట్టారు. ప్రస్తుతం ఎంపిపి పై అవిశ్వాసం పెట్టేందుకు వీలు లేదు. నెల రోజులు లో చట్ట సభలో అవిశ్వాసంపై తీర్మానం చేయనున్నారు. ఆ తీర్మానం వచ్చినట్లు అయితే అవిశ్వాసం లో టిడిపి సభ్యులు నెగ్గుతారు. సర్వ సభ్య సమావేశం సందర్భంగా ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీస్ లు ముందస్తు చర్యలు తీసుకున్నారు. సర్వ సమావేశానికి ఒక సిఐ, ఇరువురు ఎస్ఐలు, 30 మంది సిబ్బందితో బందోబస్త్ నిర్వహిస్తారని సమాచారం.

### వైసిపీకి భారీ షాక్

దర్శి నియోజకవర్గంలో వైసిపీకి భారీ షాక్ తగిలింది. ముండ్లమూరు మండలంలోని ఆరుగురు ఎంపిటిసిలు, ఒక సర్పంచ్ టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. దాసరి పెద్ద అంజయ్య పసుపుగల్లు ఎంపిటిసి, చింత పల్లి వెంకటేశ్వరరావు పూరిమెట్ల ఎంపిటిసి, వేముల పద్మా అగ్రహారం ఎంపిటిసి,

మిగతా 3లో

# మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం కు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ నివాళులు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: డాక్టర్ ఏ.పి.జె అబ్దుల్ కలాం 9వ వర్ధంతి సందర్భంగా బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ బాపట్ల త్రవ్వ కాలువ వద్ద ఉన్న అయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గంటా అంజిబాబు, జనసేన నియోజకవర్గ సమన్వయ కర్త నామన శివన్నారాయణ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఆదర్శానికి నిలువెత్తు రూపం అబ్దుల్ కలాం అని యువతలో విజయకాంక్షలను రగిలించిన మిస్సైల్ మ్యాన్ భారత దివంగత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం యువతకు స్ఫూర్తిని నింపుటకు కలలంటే నీకు నిద్రలో వచ్చేవి కావు నిన్ను నిద్రపోనివ్వకుండా చేసేవి అన్నారు. అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆమహాత్మునికి యావత్ భారత దేశం ఘన నివాళు లర్పిస్తుందని ఒక శాస్త్రవేత్తగా భారత దేశంలో అబ్దుల్ కలాం సేవలు మరువలేనివి.యువతకు ఆదర్శప్రా



యులు గొప్ప మహనీయుని అబ్దుల్ కలాం చేసిన సేవలను గురించి మరోసారి యావత్ భారతం గుర్తు చేసుకుంటుంది. కలలను సాకారం చేసుకోమ ంటూ విద్యార్థి లోకాన్ని తట్టిలేపిన మహనీయులు అబ్దుల్ కలాం.ఆచరణ ద్వారా కలలను సాకారం చేసు కుని చూపించిన ఆదర్శమూర్తి శాస్త్రవేత్తగా, విద్యా వేత్తగా, అధ్యాపకుడిగా రాష్ట్రపతిగా అబ్దుల్ కలాం అం దించిన సేవలు మరువలేనివి భారత దేశానికి 2002 నుండి 2007 సంవత్సరం వరకు 11వ రాష్ట్రపతిగా కలాం విశేష సేవలు అందించారు. భారత్ రక్షణ రంగం బ్రహ్మోస్ వంటి సూపర్ సానిక్ మిస్సైల్‌ను తయారు చేయగలి గిందంటే దానికి కారణం అబ్దుల్ కలాం వేసిన గట్టి పునాదులే. యువత ప్రతి ఒక్కరు కూడా ఆయనను ఆదర్శంగా తీసుకోవాలి. నేడు అబ్దుల్ కలాం 9వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఇవే ఘన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్య క్షులు గోళ్లపల్లి శ్రీను, జనసేన నియోజకవర్గ సమన్వ యకర్త నామన శివన్నారాయణ అబ్దుల్ కలామ్ ఫౌండే షన్ చైర్మన్ పఠాన్ రాజేష్, పల్లం సరోజినీ,వేమవరపు విజయ కుమార్, స్వచ్ఛ భారత్ బాల నారాయణ, ముప్పల శ్రీనివాసులు, క్రిస్టి యన్ సెల్ అధ్యక్షులు జంగం ప్రవీణ్, బోగిరి రామా రావు, మాడా బుజ్జిబాబు, దొడ్డక మౌలాలి, ఓటూరి బాజిబాబు, బాపట్ల బాలచందర్,ఆంద్రేయ తదిత రులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికులకు మున్సిపల్ కమిషనర్ సూచనలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రతి వార్డు పారిశుద్ధ్యం మెరుగ్గా ఉండాలని క్షేత్రస్థాయిలో పనులను వేగవంతం చేస్తూ, పర్యవేక్షిస్తూ, సిబ్బందికి సూచనలు అందిస్తూ బాపట్ల మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్ పట్టణ పరిధిలో ఉన్న వార్డులలో త్రాగునీరు, మురుగు నీరు పారుదల వ్యవస్థ, వీధి దీపాల పనితీరు, పరిసరాల పారిశుద్ధ్యం సంబంధించిన సమస్యలు తెలుసుకుంటూ శనివారం ఉదయం గంగపుత్ర కాలనీ, బేతనీ కాలనీ, రామకృష్ణాపురం ప్రాంతాలలో కాలినడకన విస్తృత పర్య టన చేశారు. అనేకమైన వినుతులు ప్రజల వద్ద నుండి వెలువత్తుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ జే వెంకట మురళి, బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ సహకారంతో ప్రతి సమస్యను అతి త్వర లోనే పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. కమిషన ర్ తో పాటు పురపాలక సంఘ సిబ్బంది ,టిడిపి నాయ కులు అంకాల శ్రీనివాస్ 2వ వార్డ్ టీడీపీ ఇంచార్జ్, రమా దేవి టీడీపీ పార్లమెంట్ మహిళా విభాగం, శిలం శ్రీనివాస్ కుమార్, క్లస్టర్ 5 ఇంచార్జ్ తదితరులు ఉన్నారు.

## కనకదుర్గమ్మకు సారె సమర్పించిన మహిళలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఆషాఢమాసంను పురస్కరించు కుని కర్లపాలెం ఆర్యవైశ్య సంఘ మహిళలు విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారికి శనివారం సారె సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజ లలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యక్కల నాగశ్వేత, ఆలపాటి అనూష,నాళం అనిత ,పబ్బిశెట్టి సువర్చల, రం గారావు, సోమశేఖర్, పోరెపల్లి శ్రావణి, నాగమణి తది తరులు పాల్గొన్నారు.

## సాగునీరు కోసం కాల్వ చివరి భూముల రైతులు ఎదురుచూపులు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మొన్నటి వరకు వరుణ దేవుడు కరుణించడంతో ప్రాణం పోసుకున్న నారుమళ్లు ఈనెల 22వ తేదీన జడ్పిటిసి సభ్యులు నర్రాసుబ్బయ్య పసుమర్తిపాలెం లాకుల వద్ద గుడ్ వాటర్ ఛానల్ కాల్వకి సాగునీరు విడుదల చేశారు. అయితే ఆ ఒకటి రెండు రోజులు మాత్రమే కాల్వలలో వంతులు వారీగా నారు మళ్లకి నీరు అందించారు. అప్పటినుండి ఇప్పటివరకు దిగువ ప్రాంతాలైన కాలవ చివర భూములకు నారు పోసిన నారుమళ్ళకు నీరు అందటం లేదని రైతులు ఆవే దన చెందుతున్నారు. కొంతమంది రైతులయితే కాల్వ వస్తుందని నారుమళ్లు సిద్ధం చేసుకున్నారు. ఇంతలో కాలువలో నీళ్లు రాకపోవడంతో నిరాశ చెందుతున్నారు. ఈ విషయంపై ఇరిగేషన్ ఏఈ వివరణ కోరగా నిజాం పట్నం ములుగు కాలువ పక్కనే ఉన్న పంట కాల్వకి గండి పడినట్లు ఆ గండిని పూడ్చి ఒకటి రెండు రోజుల్లో కాల్వ చివర భూములకు సాగునీరు అందించడం జరు గుతుందని ఆయన చెప్పారు. అంతేకాక పంట కాలువ విరువైపులా ముళ్ళ చెట్లు పెరిగి రైతులు నీరు కోసం కాల్వ మీదకు వెళ్లాలంటే ఇబ్బందికరంగా ఉంటుందని అధికారులు ఆ చెట్లు తొలగిడించాలని వారు కోరు.

## ఏపీజే అబ్దుల్ కలాం కు నివాళులర్పించిన మాజీ సైనిక సంక్షేమ సంఘం

బాపట్ల, మేజర్‌న్యూస్: భారత దేశ మాజీ రాష్ట్రపతి భారత రత్న డాక్టర్ ఏ పి జె అబ్దుల్ కలాం తొమ్మిదవ వర్ధంతి సందర్భంగా బాపట్ల పట్టణం లోని మున్సిపల్ ఆఫీసు దగ్గర గల ఏ పి జె అబ్దుల్ కలాం విగ్రహానికి బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు (ఎంపీటీసీ) తాండ్ర సాంబశివరావు ఆధ్వర్యంలో మాజీ సైనికులు పూల మాలలు తో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ భారత దేశ యువత కోసం భవిత కోసం ఆజన్మాంతం కృషి చేసిన మహనీయుడు అబ్దుల్ కలామ్ అని కొనియాడారు. శత్రుదేశాల వెన్నులో వణుకు పుట్టే విధంగా భారతదేశ రక్షణ రంగం దృఢంగా ఉండటానికి కారణం అబ్దుల్ కలాం అందించిన మిసైల్సే కారణం అని తెలియ జేశారు. మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా పేరు పొందిన ఏకైక వ్యక్తి అబ్దుల్ కలాం అని కొనియాడి, అలాంటి మహోన్నతమైన వ్యక్తి మన మధ్య లేకపోవటం బాధాకరం అని తెలియ జేశారు.



అంతిమంగా మాజీ సైనికులతో కలిసి భారత రత్న డాక్టర్ ఏ పి జె అబ్దుల్ కలాం కి జోహార్లు అర్పించి భారతమాత కు జేజేలు పలికారు. కార్యక్రమంలో అబ్దుల్ కలాం విగ్రహ వ్యవస్థాపక అధ్యక్షులు పఠాన్ రాజేష్, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు అబ్దుల్ రజాక్, షేక్ కరిముల్ల, బాలా శివా రెడ్డి, డి వెంకటేశ్వర్లు, ఊరీడ నాగరాజు, బసివి రెడ్డి, పసుపులేటి ప్రసాద్, ఎం.కె రెడ్డి, ఆడే కిషోర్, పీత సారథి మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు అంకితభావంతో ఉండాలి

- జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: విద్యా ర్థులకు మెనూలో ఉన్న ప్రకారం నా ణ్యమైన ఆహారాన్ని అందించాలని జడ్పి టిసి సభ్యు లు నర్రా సుబ్బయ్య ఉపా ధ్యాయులకు సూచించారు సందర్భంగా శనివారం మండల కేంద్రమైన నిజాం పట్నంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎస్సీ బాలుర గురుకుల పాఠశాలను ఆయన సంద ర్శించి పర్యవేక్షించారు. పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యా లు ఉన్నా యా ఉపాధ్యాయులు సమ యపాలన మరియు విద్యార్థుల వసతి గురించి స్వ యంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కాసేపు ముచ్చటించి విద్యార్థులకు పెట్టే ఆహారాన్ని పరిశీలించారు.వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా సుబ్బయ్య మాట్లాడుతూ ఉపాధ్యా యులు విద్యార్థుల పట్ల అంకిత భావం తో ఉండాలన్నారు. పాఠ శాలలో మౌలిక వసతుల సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలన్నారు. వీటన్నిటిని రాష్ట్ర మంత్రి అనగాని సత్య ప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను త్వరగా పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆయ న వెంట పాఠశాల ఉపాధ్యా యులు, టిడి పి నాయకులు ఉన్నారు.

## హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులుగా గుర్రం ప్రసాద్



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: హ్యూమన్ రైట్స్ ప్రొటక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్స్ వారి ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా ప్రెసిడెంట్ గా మండలంలోని పల్లెకోన గ్రామానికి చెందిన గుర్రం ప్రసాద్ శనివారం నూతనంగా బాధ్యతలు చేపట్టారు. అదేవిధంగా మం డలంలోని పెదలంక గ్రామానికి చెందిన ఎన్ చంద్రశేఖర్ బాబు సంస్థ నేషనల్ వైస్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టారు.రెండు రాష్ట్రాల ఉమ్మడి హ్యూమన్ రైట్స్ చైర్ పర్సన్ డాక్టర్ ఉన్నం జ్ఞానసుందరి వీరిరువురికి ఐడి కార్డులు ఇచ్చి సత్కరించి బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా ప్రసాద్,చంద్రశేఖర్ బాబులు మాట్లాడుతూ సమాజంలో ఎటువంటి సమస్యలు ఉన్నా,వారి వారి హక్కు లకు ఎటు వంటి భంగం కలిగిన, తమను గాని, సంస్థ సభ్యులలో ఎవరి నైనా సంప్రదించి సమస్యలు పరిష్క రించే దిశగా హ్యూమన్ రైట్స్ సభ్యు లు ఎల్లవేళలా అందుబాటులో ఉం టారని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో జ్యోతి రాజు,మనోహర్ తది తరులు పాల్గొన్నారు. వీరిరువురి నియామకం పట్ల పల్లికోన గ్రామానికి చెందిన మద్దాచిన్న నాంచారయ్య, నరసింహ, సుబ్బారావు తదిత రులు అభినందనలు వ్యక్తపరిచారు.

## అబ్దుల్ కలాం ఆశయానికి కృషి చేద్దాం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: అబ్దుల్ కలాం ఆశయానికి కృషి చేద్దామని కర్లపాలెం డిప్యూటీ తాసిల్దార్ షేక్ సలీమా అన్నారు. అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా స్థానిక తాసి ల్దార్ కార్యాలయం వద్ద గల విగ్రహానికి ఆమె పూలమాలవేసి సిబ్బందితో కలసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సలీమా మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహా మేధావి డాక్టర్ అబ్దుల్ కలాం అన్నారు. ఈ



కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీనివాసరావు, వీఆర్వో లు, ఉపాధ్యా యులు ఈ. పోలీసు రావు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యలంక యాత్రికుల భద్రతా ఏర్పాటు పరిశీలించిన డి.ఎస్.పి

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు సూర్యలంక సముద్ర తీరంలో భద్రత ఏర్పాట్లను పరిశీలించిన బాపట్ల డిఎస్పి సిహెచ్.మురళీ కృష్ణ. వారాంతాల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల లోని వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్య లో యాత్రి కులు బాపట్ల జిల్లాలోని సూర్యలంక, వాడరే వు, రామా పురం బీచ్ లకు వచ్చే అవకాశం ఉందని, దానికి తగిన విధంగా భద్రత చర్యలు తీసుకోవాలని, యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ఎవరైనా యాత్రికులు ప్రమాదాలకు గురైతే రక్షించడానికి సముద్ర తీరాలలో గజ ఈతగాళ్లను అప్రమత్తంగా ఉంచాలని ఎస్పీ తుషార్ డూడి పోలీసు అధికారులను ఆదేశించారు. ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం బాపట్ల డిఎస్పి సూర్య లంక సముద్ర తీరాన్ని



సందర్శించారు. పోలీస్ ఔట్ పోస్ట్ ను, టవర్స్ ను పరిశీలించారు. ప్రతిక్షణం అప్రమ త్తంగా వ్యవహరిం చాలని గజ ఈతగా ళ్లను ఆదేశిం చారు. సముద్రంలో నిర్దిష్ట లోతులో ఏర్పా టుచేసిన ఎరుపు రంగు జెండా లను దాటి యాత్రికులు ఎవరు సముద్రం లోకి వెళ్లకు ండా చూసుకోవాలన్నారు. ఎప్పటి కప్పుడు పబ్లిక్ అడ్రెస్సి ంగ్ సిస్టం ద్వారా యాత్రికులను అప్రమత్తం చేస్తూ ఉండాలని సూచిం చారు. పోలీస్ అధికారులు, సిబ్బంది, మెరైన్ సిబ్బంది సముద్ర తీరంలో సమర్థవం తంగా గస్తీ విధులు నిర్వహి ంచాల న్నారు. మద్యం సేవి ంచి ఎవరు సముద్రంలోకి దిగకు ండా తగిన చర్యలు తీసుకోవా లన్నారు. ఎవరైనా ఆకతా యిలు యాత్రికుల ను ఇబ్బం దులకు గురి చేస్తున్నా, అసభ్యకరంగా ప్రవర్తి స్తున్న వెంటనే వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసు కోవా లని పోలీస్ అధికా రులను ఆదేశించారు. యాత్రి కులు పోలీస్ అధికా రులు, సిబ్బంది యొక్క సూచనలు పాటిస్తూ సముద్ర తీరంలో ఆహ్లాదకరంగా గడిపి సురక్షిత ంగా గమ్యస్థానా లకు చేరుకోవాలని సూచిం చారు. బాపట్ల రూరల్ సిఐ శ్రీహరి, మెరైన్, ఇతర పోలీస్ అధికా రులు, సిబ్బంది, గజ ఈతగాళ్లు ఉన్నారు.

## వేడెక్కిన ముండ్లమూరు రాజకీయం

**మొదటి పేజీ తరువాయి** తెలుకుట్ల బ్రహ్మయ్య నూజల్లపల్లి ఎంపిటిసి, తులసిబాయ్ పులిపాడు తండా ఎంపిటిసి, కీర్తిపాటి పూర్ణ చంద్రరావు భీమవరం ఎంపిటిసి, వరగని బాల సుందరరావు పసుపుగళ్ళు ఎంపిటిసి, మరో 30మంది వైసీపీని వీడి టిడిపిలో చేరారు. ప్రకాశం జిల్లాలో ఇప్పటి వరకూ వైఎస్ఆర్‌సీపీకి కంచుకోటగా ఉన్న దర్శి నియోజకవర్గంలో అనూహ్య రాజకీయ మార్పులు చోటుచేసుకున్నాయి. ఆ నియోజకవర్గం సర్పంచులు, ఎంపీటీసి, కార్యకర్తలు ఆ పార్టీని వీడటంతో అక్కడ వైఎస్ ఆర్‌సీపీ కోట బీటలు వారింది. దర్శి నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా రావడంతో అక్కడ ఒక్కసారిగా అనూహ్య మార్పులు చేసుకున్నాయి. గొట్టిపాటి లక్ష్మి నాయకత్వ తీరును మెచ్చుకుని ఇతర పార్టీల నాయకత్వ శ్రేణులు ఆమెతో కలిసి అడుగేయడానికి సిద్ధపడుతున్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే ఆమె సంకల్ప కృషికి తాముసైతం భాగస్వాములం అవుతామని ముందు కొస్తున్నారు. అందులో భాగంగా శనివారం ముండ్లమూరు మండలానికి చెందిన పలువురు సర్పంచ్ లు, ఎంపీటీసి, కార్యకర్తలు వైఎస్ఆర్‌సీపీని వీడి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ సమక్షంలో టీడీపీలోకి చేరారు. దర్శి ఎల్పి రోడ్డులోని గొట్టిపాటి లక్ష్మి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె వారందరికీ టీడీపీ కండువాలతో సత్కరించి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

**కూటమి ప్రభుత్వంతోనే గౌరవం**

డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవశాలి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా, సమర్థవంతమైన దమ్మున్న నేత డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ సారథ్యంలో సర్పంచులు, ఎంపీటీసి, జెడ్పీటీసీలకు సరైన గౌరవం దక్కుతోందన్నారు. గ్రామాలలో రోడ్లు, మంచినీటితో పాటు ఇతర సదుపాయాల కల్పన, వివిధ ప్రభుత్వ పథకాలన్నీ స్థానిక ప్రజాప్రతినిధుల చేతుల మీదుగానే జరిపించేది ఎన్డీఏ ప్రభుత్వం అని తెలియజేశారు.

**ఢిల్లీ వెళ్ళి ధర్నా సిగ్గుచేటు**

గ్రామస్థాయి నుంచి మండలం, జిల్లా స్థాయి నాయకుల వరకు ఎమ్మెల్యేలు, ఎంపీలు రాష్ట్ర అభివృద్ధిపై చర్చించేందుకు మమేకం కావడం ఇప్పుడే చూస్తున్నామని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. గత ప్రభుత్వ ఐదేళ్ళ హయాంలో ఇలాంటి స్నేహపూర్వక సంస్కృతిని చూడలేదన్నారు. రాష్ట్రానికి రావాల్సిన బ్రాండ్ ఇమేజ్ మీద దెబ్బకొట్టి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రాగానే రాష్ట్రపతి పాలన కోరుతూ జగన్ రెడ్డి ఢిల్లీ వెళ్ళి ధర్నా చేయడం అత్యంత సిగ్గుచేటని చెప్పారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ మండల టీడీపీ మండల అధ్యక్షులు, వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, అనుబంధ సంఘాలు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులంతా బాధ్యతతో పని చేయాలి





**మొదటి పేజీ తరువాయి** సమర్పించని వారికి పెన్షన్ నిలిపివేయాలని అన్నారు. నూతనంగా పింఛన్లు, ఇళ్ల నిర్మాణం, రేషన్ కార్డుల కోసం ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశించారు. మిగిలిపోయిన పింఛన్ డబ్బులు సిబ్బంది మండల కేంద్రంలోని బ్యాంకుకు వెళ్లి జమ చేస్తున్నారని, అలా కాకుండా దగ్గరలోని బ్యాంకులో జమ చేసేలా వెసులుబాటు కల్పిస్తామని అన్నారు. గ్రామంలోని వాటర్ ట్యాంక్‌లో ఎప్పటికప్పుడు క్లోరినేషన్ ప్రక్రియ చేపట్టాలని మంత్రి సూచించారు.

**గృహ నిర్మాణ శాఖాధికారులు, సచివాలయ సిబ్బందితో సమీక్ష**

ప్రకాశం జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారులు, పలువురు సచివాలయ సిబ్బందితో శనివారం తూర్పునాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి సమీక్ష నిర్వహించారు. మొదట గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఇళ్లకు సిమెంటు ఇవ్వడంతో పాటు బిల్లులు త్వరిత గతిన చెల్లించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో సుమారు రూ. 50 కోట్ల మేర పెండింగ్ బకాయిలు ఉన్నట్లు అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. 2014-19 టీడీపీ హయాంలో నిర్మించిన ఇళ్లకు వైసీపీ ప్రభుత్వం బిల్లులు నిలిపి వేసిందని, ఆ నిలిపివేసిన బిల్లులు కూడా త్వరలోనే చెల్లించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి అన్నారు. అనంతరం గ్రామ సచివాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. సచివాలయ ఉద్యోగులు నిర్వర్తించే బాధ్యతల గురించి మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది పలు అంశాలు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. తమపై అజమాయిషీ చేసేది తమ మాతృశాఖలని, జీతాలు చెల్లించేది మాత్రం పంచాయతీ సెక్రటరీలు అన్నారు. అలా కాకుండా తమను పూర్తిగా మాతృశాఖలకు అనుసంధానం చేయాలన్నారు. తమకు రికార్డ్ అసిస్టెంట్ పే స్కేల్ అమలు చేస్తున్నారని, జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ అమలు చేయాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయ వాలంటరీ వ్యవస్థపై త్వరలో కమిటీ వేసి అధ్యయనం చేస్తామన్నారు. ఆ కమిటీ నివేదిక అనంతరం విధి, విధానాలు రూపొందిస్తామని అన్నారు. వచ్చే నెల పింఛన్ల పంపిణీ ఆగస్టు 1న ఉదయం 6 గంటలకే ప్రారంభించి ఉదయం 10 గంటల లోపు పూర్తి చేయాలని సచివాలయ సిబ్బందికి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సూచించారు.

# తల్లిదండ్రులను గౌరవించాలి : కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డి





**గాంధీ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా పేరెంట్స్ డే వేడుకలు**

**తల్లిదండ్రులకు ఆటల పోటీలు, విజేతలకు బహుమతులు**

**అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని మంగమూరు రోడ్డులో ఉన్న గాంధీ ఇ-టెక్నో స్కూల్లో శనివారం తల్లిదండ్రుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ మాధురి పర్యవేక్షణలో ఈ వేడుకలు జరిగాయి. విద్యార్థినీ, విద్యార్థులు తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఆళ్ళ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ టెక్నాలజీ యుగంలో మానవ సంబంధాలు సన్నగిల్లుతున్నాయన్నారు. మనం ఎంత స్థాయికి వెళ్లినా, ఏ స్థాయిలో ఉన్నా తల్లిదండ్రులను ప్రేమించాలన్నారు. ప్రిన్సిపల్ మాధురి మాట్లాడుతూ చిన్నతనం నుండే తల్లిదండ్రులను పట్ల భయం, భక్తి, ప్రేమను కలిగి ఉండాలన్నారు. తల్లిదండ్రుల వద్ద విద్యార్థులు దీవెనలు అందుకున్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించారు.

అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ, సిబ్బంది ఉన్నారు.

## దేశంలో ఆకాంక్ష జిల్లాల కార్యక్రమ పనితీరు, పెంపుదలకు చర్యలేవి: ఎంపి మాగుంట



ఒంగోలు, మేజర్‌న్యూస్: దేశంలో ఆకాంక్ష జిల్లాల కార్యక్రమ పని తీరు, పెంపుదలకు తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. జిల్లాల ఎంపికకు ప్రమాణాలు, పనితీరుపై పరిశోధనలు, నిధుల కేటాయింపు, వినియోగం, ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లాల పనితీరు, పెంపుదల గురించి ప్రభుత్వ చర్యలపై ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎంపి మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర గణాంకాల, కార్యక్రమాల అమలు, ప్రణాళిక, సాంస్కృతిక శాఖల సహాయక (స్వతంత్ర) మంత్రి రావ్ ఇందెర్జిత్ సింగ్ సమాధానం ఇచ్చారు. శారీరక శ్రమపై ఆధారపడిన భూమి లేని గృహాలు, ఆరోగ్యం, పోషణ లేని గృహాలు, కుంగుబాటులోని పిల్లల, ప్రాథమికంగా వదలివేయబడిన పిల్లలు, విద్యుత్ లేని గృహాలు, వ్యక్తిగత మరుగుదొడ్లు లేని గృహాలు, నీటి వసతి లేని గ్రామీణ గృహాలు, ఉపాధ్యాయుల తక్కువ నిష్పత్తి, గ్రామీణ సడక్ యోజన లేని గ్రామాలు మొదలగు ప్రమాణాల ఆధారంగా ఆకాంక్ష జిల్లాలు ఎంపిక చేయబడునని, ఆకాంక్ష జిల్లాల కార్యక్రమాన్ని సమగ్రమైన అంచనా వేయుటకు రెండు సంస్థలు పనిచేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం క్రింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మొత్తం రూ.34.2కోట్లు మంజూరు చేయగా, అందులో అల్లూరి సీతారామరాజు జిల్లాకు రూ.10.19 కోట్లు, పార్వతీపురం మన్యం జిల్లాకు రూ 5.05 కోట్లు, విశాఖపట్నం జిల్లాకు రూ. 2.93 కోట్లు, విజయనగరం జిల్లాకు రూ.5.01 కోట్లు, వై.ఎస్.ఆర్. కడప జిల్లాకు రూ.11.07 కోట్లు కేటాయించబడ్డాయని, ఈ మొత్తాలను కమ్యూనిటీ గ్రంథాలయాలు, పాఠశాల భవనాలు, తరగతి గదులు, అంగన్వాడి భవనాలు, వైద్యశాలలు, మరుగుదొడ్ల నిర్మాణాలతో పాటు మంచి నీటి వసతులు, అంబులెన్సులు, మౌలికవసతులు, మధ్యాన్న భోజనాలు మొదలగు వాటికి వినియోగిస్తున్నారని కేంద్ర మంత్రి తెలియజేశారు.

## వసతి గృహంలో బాలికను గుట్టుగా తరలింపు



**మొదటి పేజీ తరువాయి** విద్యార్థులు అలా వెళ్లి మరలా తిరిగి రాలేదని, ఎందుకు రాలేదని వార్డెన్ అడిగితే వాళ్లకి టీసీ ఇచ్చి పంపించామని సమాధానం చెప్పారని, ఈ క్రమంలోనే సీయోను కుమారిని కూడా వ్యక్తితో వెళ్లాలని ఆయా లక్ష్మి హుకుం జారీ చేసింది. దీంతో ఆ బాలిక ఆ వ్యక్తి బండిపై వెళుతుండగా మార్గమధ్యలో ఎక్కడికి తీసుకెళ్తున్నావని ప్రశ్నించగా సదరు వ్యక్తి రెండుసార్లు కొట్టాడని, అలాగే బాధతో బండి వెనుక కూర్చున్న బాలిక పెద్ద కొండూరు గ్రామ వద్దకు వెళ్లాక టీ తాగేందుకు బండి ఆపడంతో అతని చెర నుంచి బాలిక తప్పించుకువెళ్ళింది. బాలిక పరిస్థితిని గమనించిన స్థానికులు విషయం తెలుసుకుని దుగ్గిరాల పోలీస్ స్టేషన్లో గ్రామస్తులు అప్పగించారు. జరిగిన ఒక సంఘటనకు బాధ్యులైన వారిని శిక్షించాలని, తమ పిల్లను తమతో పాటు పంపించి వేయాలంటూ ఆర్డీఓను బాలిక తల్లిదండ్రులు కోరారు. జరిగిన సంఘటనపై రేపల్లె ఆర్డీఓ హేలా షారోన్ ఎస్సీ బాలికల వసతి గృహాన్ని పరిశీలించి, దర్యాప్తు చేసి, బాలికను, తల్లిదండ్రులను, వివరాలు అడిగి తెలుసుకొన్నారు. జరిగిన సంఘటనను పూర్తిగా ఆర్డీఓకి బాలిక వివరించగా, వారిపై కేసు నమోదుచేసి, వార్డెన్‌ను, అయాను విధుల నుంచి తొలగించాలని సాంఘిక సంక్షేమశాఖ అధికారులకు అదేశాలు జారీ చేశారు.

## సైలెంట్‌గా చేశాం?

**మొదటి పేజీ తరువాయి** భారీగా ప్లెక్సీలు వేయించి తామే పార్టీ వర్గీయులమని, తామే ఎమ్మెల్యేకు ముఖ్యులమని భావన కలిగేలా ప్రచారం చేసుకుంటున్నారు. మరికొందరు ఐదేళ్లు ఏదో రకంగా ప్రయోజనం పొందేందుకు ఎన్నికల్లో వైకాపాకు వీరాభిమానుల్లాగా చెలరేగిన వాళ్లు ఇప్పుడు ధనం, కులం, వర్గం అండగా పెట్టుకొన్ని పార్టీలోని ముఖ్యనాయకుల వద్ద చేరడం మేమంతా కూడా సైలెంట్‌గా టిడిపి కోసం పనిచేశాం మేము పనిచేయకుంటే ఇంత మెజార్టీ వస్తుందా అని నమ్మబలుకుతున్నారు. ముఖ్యనాయకులు కూడా తమ వర్గం, కులం, ధనం ఉంటంతో వారికి ఆశ్రయాన్ని ఇచ్చి ఎమ్మెల్యే వద్దకు పార్టీతో ప్రమేయం లేని వ్యక్తులను ప్రతిపాదించడం వారికి లబ్ధి కలిగించేలా చేస్తున్న కార్యక్రమాలతో టిడిపిలోని నిజమైన క్యాడర్‌లో ఆందోళన మొదలయ్యింది. ఇప్పటికే టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్‌లు పార్టీ వర్గీయులకు అన్నింట్లో ప్రాధాన్యత ఉంటుందని ప్రకటించిన నియోజకవర్గాలలో క్షేత్రస్థాయిలో పరిణామాలు మరో రకంగా ఉన్నాయి. ఇప్పటికే ఎమ్మెల్యేలు సైతం ఈ కొత్త మొహాలను చూసి వీరంతా ఎవరు ఎప్పుడు పార్టీలో చేరారు, తమ ఎన్నికల ప్రచారంలో కూడా కనిపించలేదని తమ ఓటమి కోసం యత్నించిన వీరి ప్రయోజనాల కోసం ఎందుకు సిఫార్సు చేస్తున్నారని జిల్లాలో కొన్ని చోట్ల ద్వితీయశ్రేణి నాయకత్వంపై ఎమ్మెల్యేలు ఆగ్రహం చేసిన సందర్భాలు ఉన్నాయి. జిల్లాలోని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు ఇలా పార్టీలో జొరబడి పార్టీ వర్గీయులను దూరం చేస్తున్న వారికి అడ్డుకట్ట వేయకపోతే టిడిపి ఉనికి ప్రమాదంలో పడే అవకాశాలు ఉన్నాయని నిజమైన టిడిపి వర్గీయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# దండిగా నీరు ఆయ కట్టుకు కన్నీరు : బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: అధికంగా వర్షాలు నమోదు అవుతున్నాయి కృష్ణా నది నీరు కెనాల్స్ ద్వారా పొలాలకు నీరు అందుతుంది కానీ ఆయ కట్లు అన్యక్రాంతం అయ్యాయని పెనుముప్పు పొంచి ఉందని అన్నారు నరేంద్ర వర్మ. బాపట్ల మండలం జిల్లెలమూడి, కంకటపాలెం, నరసాయపాలెం గ్రామాల మీదగా ప్రవహిస్తున్న కొమ్మూరు కెనాల్ ను పరిశీలించిన బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గంలో బాపట్ల రూరల్ మండలానికి సంబంధించి అతి ముఖ్యమైన కాలువ బాపట్ల ఛానల్ కొమ్మూరు ఛానల్ నుంచి ప్రారంభమయి లాకుల ద్వారా నీరు పారుదల అవుతుందని అవి ఎప్పుడో బ్రిటిష్ కాలం నాడు నిర్మించిన కెనాల్స్ అవటం వలన నీరు వదిలిన సమయంలో లాకులు ఎత్తాలన్నా, దించాలని బిగుసుకుపోయి లస్కర్లు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. రైతులు వాళ్లే తాడులతో కట్టుకున్నారని అవి గుర్తించి ఇరిగేషన్ అధికారులకు మరమ్మత్తులకు ఆదేశాలు ఇవ్వగా ఏఈ సాంబశివరావు







వారి సహాయ సిబ్బందితో వెంటనే చేశారని చెప్పారు. బాపట్ల నియోజకవర్గ రైతులు అధికంగా ఈ ఛానల్ ద్వారానే సుమారుగా 20 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని మునుపు 2006లో మరమ్మత్తులు చేశారని, కాలువ గట్లు వైసిపి ప్రభుత్వం లో కొంచెం కొంచెం తొలగించి బలహీనపరిచారని ఎక్కువ దిగుబడి పొందాలని దురాశతో గట్లు తవ్వుకుంటూ పోయారని వానలు వరదలు అనుకోని విపత్తులు సంభవించినప్పుడు గట్లు బలహీనంగా ఉండటం వలన పంట మొత్తం నీట మునిగి అధిక నష్టం వాటిల్లుతుందని అన్నారు. కాలవ గట్లు ఆక్రమణపై కలెక్టర్ కి అడిగి వివరణ తీసుకొని హద్దురాళ్ళు ఏర్పాటు చేస్తానన్నారు. మళ్లీ గట్లు పునర్నిర్మాణం చేసి వాటిపై మామిడి మొక్కలు నాటి ఇరిగేషన్ శాఖకు ఆదాయం వచ్చే విధంగా తీర్చిదిద్దుతానని. రైతు చక్కగా వ్యవసాయం చేసుకోవచ్చని గట్లు బలంగా ఉంటే చివరి ఆయకట్ట వరకు వాహనంతో వెళ్లొచ్చని. రైతు అని గర్వంగా చెప్పుకునేలా చర్యలు చేపడతానని నీ పొలం ముందు గట్టు అన్యక్రాంతం అవుతుంటే మనకెందుకులే అని ఊరుకోవద్దు నీ పొలం ముందు గట్టు కాపాడుకునే బాధ్యత మీకు ఉంది. ఎకరాకు 40 నుండి 45 వరకు ధాన్యం పండించుకొని దిశ దిశగా దశగా మార్చుకొని ఆర్థికంగా మెరుగవ్వాలని రైతే రాజు అనే నినాదం నిజమవ్వాలని అన్నారు. ఒక మంచికి శ్రీకారం చుట్టి ఒక కొత్త ఒరవడికి అవకాశాలు పెంచడం కోసం రైతులందరూ ఒక అవకాశం ఇవ్వాలి సమాజ శ్రేయస్సు కోసం కొత్తగా ఉన్న మీరందరూ సహకరించి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఇరిగేషన్ అధికారులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఏపీ డీజీపీని మర్యాదపూర్వకంగా కలసిన బాపట్ల జిల్లా ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీగా ఇటీవల నూత నంగా బాధ్యతలు స్వీకరించిన తుషార్ డూడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సిహెచ్. ద్వారకా తిరుమలరావు ని శుక్రవారం మంగ ళగిరిలోని ఏపీ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో మర్యాపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

## నారాయణస్వామి ఆరాధనకు ఏర్పాట్లు పూర్తి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ మిట్టపాలెం నారాయణస్వామి ఆరాధన మహోత్సవం సందర్భంగా భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లన్నీ పూర్తి చేసినట్లు ఇఓ గిరిరాజు నరసింహబాబు, వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చినఆది నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆరాధన మహోత్సవం సందర్భంగా దేవస్థానం ఆవరణ లో దాతల సహకారంతో నిర్మించిన గోశాలను కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ప్రారంభిస్తారని ఇఓ, చైర్మన్ తెలిపారు. శనివారం నారాయణస్వామి దేవస్థానం నందు వసతుల ఏర్పాట్లను పామూరు సిఐ రామానాయక్, స్థానిక యస్ఐ ప్రేమ్ కుమార్‌తో కలిసి పరిశీలించి దేవస్థానం వారికి పలు సూచనలు చేశారు. ఆరాధన మహోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం స్వామివారికి పంచామృత అభిషేకం పూజలు అనంతరం అలంకరణ చేసిన తదుపరి హోమ పూజలు పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించి స్వామి వార్లకు మహానైవేద్యం సమర్పించనున్నట్లు అదేవిధంగా దాతల సహకారంతో భోజనవసతి సాంస్కృతిక కార్యక్ర మాలు రాత్రికి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మహావిష్ణువు నారాయణస్వామి గ్రామోత్సవం నిర్వహించబడునని ఇఓ, చైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణను విద్యుత్తు దీపాలు పచ్చనిపందిరిలతో అలంకరణ చేశారు.



## అమరవీర సైనికులకు నివాళులర్పించిన ఎమ్మెల్యే

బాపట్ల రూరల్ మేజర్ న్యూస్: బాపట్ల పట్టణం (రాష్ట్ర, జిల్లా త్రిదళ మాజీసైనికుల సంక్షేమ సంఘం) దేశసేవకులైన మాజీసైనికులను బాపట్ల నియోజకవర్గం ఎం ఎల్ ఏ నరేంద్ర వర్మ సన్మానించారు. కార్గిల్ దినోత్సవం సందర్భంగా అమరవీరులైన సైనికులకు జోహార్ నినాదాలతో అమర వీరుల సైనిక స్థూపానికి నివాళులర్పించి అనంతరం మాజీసైనికులను సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య కార్యదర్శి షేక్ కాలేషా అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన బాపట్ల నియోజకవర్గం ఎం ఎల్ ఏ నరేంద్ర వర్మ ను మాజీసైనికులు ఘనంగా సన్మానించారు. 540 మంది సభ్యులు గల బాపట్ల మాజీసైనికుల సంక్షేమ అసోసియేషన్ జిల్లాలో మాత్రమే కాక రాష్ట్రం లో నున్న 26 జిల్లాలకు చెందిన త్రిదళ మాజీసైనికులకు బాపట్ల లో గల కార్యాలయం నందు అందించిన మరియు అందిస్తున్న సేవలను ఇండియన్ ఎక్స్ సర్వీసెస్ లీగ్ ఢిల్లీ వారి రాష్ట్ర ముఖ్య కార్యదర్శి రెడ్డి శ్రీనివాస వర ప్రసాద్ వివరించారు. మాజీసైనికులు దేశానికి వెన్నుముఖ లాంటివారని వర్ణిస్తూ నేను కూడా దేశానికి సేవ చేయాలని నేవీ నందు ప్రయత్నం చేశానని తెలియచేశారు. రైతులకు ప్రభుత్వం చేస్తున్న సేవలను వివరిస్తూ మాజీసైనికులన సేవలను కొనియాడుతూ మా సహాయ సహకారాలు ఉంటా



యని అన్నారు. దేశసేవలో ప్రాణాలు కోల్పోయిన బాపట్ల వాసి రజ్జు బాషా తల్లి దర్యాబి తో మాట్లాడి కుటుంబవిషయాలు తెసులుకున్నారు. మాజీసైనికులతో చర్చిస్తూ వారి సమస్యలను తెలుసుకొని సత్వరమే పరిష్కరిస్తామని అన్నారు. వందేమాతరం గీతం తో ప్రారంభమైన మాజీసైనికుల సమావేశం జనగణమణ గీతం తో ముగిసింది. ఉపాధ్యక్షులు ఖాదర్ మస్తాన్, సంయుక్త కార్యదర్శి షేక్ ఏస్థాని, కోశాధికారి వంశీ కృష్ణ, యుద్ధవీరులు, వీర నారీమణులు, సభ్యులు లక్ష్మి నారాయణ, కామరాజు, శ్రీనివాస రెడ్డి, వీర నాగేశ్వర రావు, రాఘవయ్య, లక్ష్మి, దర్యాబి, అలీ, ప్రశాంత్ కుమార్, వసంత రావు, మొహినుద్దీన్ మరియు అధికశాతం లో మాజీసైనికులు వితంతువులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ లో శ్వేతపత్రం చర్చల్లో ఎందుకు పాల్గొనలేదు జగన్ రెడ్డి

### తూనుగుంట్ల సాయిబాబా

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: శ్వేత పత్రాలను అబద్దపు పత్రాలుగా పోలుస్తూ,హామీల అమలుపై ప్రజల దృష్టిని మళ్లించేందుకు శ్వేత పత్రాల పేరుతో డ్రామా అంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శుక్రవారం విలేకరుల సమావేశంలో పేర్కొనటం సిగ్గుచేటని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఖండించారు. శనివారం స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో సాయిబాబా విలేకరులతో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి అరాచక పరిపాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కుదేలైందని,రూ 13 వేల కోట్ల అప్పులతో ఆర్థిక విధ్వంసాన్ని సృష్టించిన జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు ప్రకటించిన శ్వేత పత్రాలను డ్రామాగా అభివర్ణించటం ఆయన అజ్ఞానానికి నిదర్శనమన్నారు.ఐదు రోజులు పాటు జరిగిన అసెంబ్లీ చర్చల్లో,శ్వేత పత్రాల ప్రకటనపై చర్చించేందుకు అసెంబ్లీకి రాకపోవడానికి కారణమేంటి జగన్ రెడ్డి అంటూ ప్రశ్నించారు?అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా లేదని అలిగావా! 45 రోజుల పరిపాలనలో చంద్రబాబు నాయుడు ప్రకటించిన హామీలలో చిన్నాభిన్నమైన ఆర్థిక వ్యవస్థలో మాటకు కట్టుబడి అవ్వ-తాతల పెన్షన్ రూ 3వేల నుండి రూ 4 వేలకు ప్రకటించి అమలు చేయడం,16 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలకు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించటం,ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేయడం,ఉచిత ఇసుక అమలు చేయడం,హామీలు నెరవేర్చడం కాదా అంటూ



సాయిబాబా ప్రశ్నించారు. వైయస్సార్ పార్టీకి చెందిన 36 మంది కార్యకర్తలను,నాయకులను తెలుగుదేశం వారు హత్య చేశారంటూ చెప్పే జగన్మోహన్ రెడ్డి, వినుకొండలో ఒక్క రషీదు కుటుంబాన్ని మాత్రమే పరామర్శించి మిగిలిన 35 కుటుంబాలను ఎందుకు పరామర్శించలేదంటూ సాయిబాబా ప్రశ్నిస్తూ,హత్యకు గురికాబడిన వైయస్సార్సీపి పార్టీ కార్యకర్తల పేర్లు,అడ్రస్సులు ప్రభుత్వానికి తెలియజేస్తే,చట్టపరమైన చర్యలు తీసుకుంటామంటూ అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటిస్తే,ఆయా పేర్లు చెప్పలేక పోవటానికి కారణమేంటి అంటూ నిలదీశారు.మీ పార్టీలో రషీదుకు ఒక న్యాయం మిగిలిన కార్యకర్తలకు మరొక న్యాయమా? అంటూ ఆయన నిలదీశారు. సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కుక్కల వెంకటేశ్వరరావు,మంద్రు శ్రీనివాసరావు,గుర్రం బాబు, మహమ్మద్ సోహెల్,కొన్నిపాటి లోకానంద్,వేల్పూరి సీతయ్య, లంకా మురళి,డొక్కు శ్రీనివాసరావులు,కట్టా శరత్,పెదలంక సుబ్బారావు,బట్టు మోహన్,కొలుసు పోతురాజు,కౌసర్ ఆలీ,ఇంతియాజ్,వడ్లమూడి నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాంకు ఎమ్మెల్యే కొండయ్య ఘన నివాళి



చీరాల, మేజర్‌న్యూస్: యువత భవిత కోసం తపించిన మహా తపస్వి భారత దేశ రక్షణ రంగాన్ని అగ్రపథంలో నిలిపిన మహోన్నత వ్యక్తి భారత రత్న డాక్టర్ అబ్దుల్ కలాం అని అన్నారు. మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా మాజీ రాష్ట్రపతి భారత రత్న ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా శనివారం తెలు గుదేశం పార్టీ కార్యాలయం లో స్థానిక శాసన సభ్యులు మద్దులూరి మాల కొండయ్య ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే కొండయ్య మాట్లాడుతూ మహోన్నత మైన వ్యక్తి కలాం దేశ యువతకు ఆదర్శ ప్రాయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయ కులు గుద్దాంటి చంద్రమౌళి, కౌతారపు జనార్ధన్, గంజి పురుషోత్తం, గజవల్లి శ్రీనివాసరావు, శ్రీనివాస్ తేజ, తేల్లప్రోలు నాగేశ్వరరావు, రాముడు, సుబ్బ లక్ష్మి, నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నగదు అపహరణ పై ఫిర్యాదు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం హనుమాన్ నగర్ గ్రామం లో కోకి అంకిరెడ్డి( 51) వృత్తిరీత్యా సువాబు కర్ర కొనుగోలు చేసి అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న క్రమంలో 25.07.2024 వ తేదిన సాయంత్రం 5.00 గంటలకు అంకిరెడ్డి పని నిమిత్తం బాపట్ల లో ఉండగా బార్య టిఫినె చేసి మద్యాహ్నం సుమారు 2.00 గంటల సమయం న ఇంటికి తాళం వేసి, పక్కనే ఉన్న గ్రామం లోని సుబ్బారావు షాప్ కి వెళ్లి తిరిగి సుమారు 4.00 గంటల సమయంలో ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళం పగలగొట్టి, సుత్తి ని గడప దగ్గరే పదవేసినట్లు భర్తకు ఫోన్ చేసి తెలుపగా అంకిరెడ్డి వచ్చి పరిశీలించి గుర్తు తెలియని వ్యక్తులు ఇంటిలోకి ప్రవేశించి, టేబుల్ సరుగు లో ఉన్న బీరువా తాళం తీసి బీరువా లో ఉన్న లక్ష రూపాయలు దొంగిలించినట్లు నిర్ధారించుకొని పెద్దలతో వచ్చి రూరల్ పోలీస్ స్టేషన్ నం దు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు నమోదు చేసుకొని దర్యా ప్తు చేసి త్వరలో పట్టుకుంటామని అన్నారు సీఐ శ్రీహరి.



## శ్రీఅంకమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మహాదేవపురం గ్రామంలోని శ్రీఅంకమ్మ తల్లి తిరుణాళ్ళ సందర్భంగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, వారి సతీమణి సౌజన్య, కుమారులు అవినాష్, సందీప్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## అబ్దుల్ కలాం సేవలు మరువలేనివి

### అబ్దుల్ కలాం చిత్రపటానికి పువ్వాడి ఘన నివాళి

పామూరు, మేజర్‌న్యూస్: భారతరత్న మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం అందించిన సేవలను ఎప్పటికీ మర్చిపోలేమని తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. అబ్దుల్ కలాం వర్ధంతిని శనివారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్షిపణి శాస్త్ర విజ్ఞానం రంగంలో చిరస్మరణీయ సేవలు అందించిన కలాం దేశ యువతకు ఆదర్శప్రాయులన్నారు. పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), పువ్వాడి రామారావు, బొల్లా నరసింహారావు, యారవ శ్రీనివాసులు, సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి, షేక్ గౌస్ బాషా,తడికమల్ల సుబ్బారావు, మన్నం రమణయ్య, ఆర్‌ఆర్ రఫీ, సోమిశెట్టి నారాయణ, దేవరపు మాల్యాద్రి, డీవీ మనోహర్, బత్తుల సత్యం, పిడుగు శ్రీను, రంతుల్లా, హజరత్, మండ్లా రమణయ్య, శేష మోషే తదితరులు పాల్గొని అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



## కేంద్ర సమాచార మంత్రిని కలిసిన హైకోర్టు లాయర్ బాచిన హనుమంతరావు

పంగులూరు, మేజర్‌న్యూస్: కేంద్ర సమాచార మరియు ప్రసార , పార్లమెంటు వ్యవహారాల శాఖ మంత్రి డి ఆర్ ఎల్ మురుగన్ ను కేంద్ర ప్రభుత్వం న్యాయవాది, హైకోర్టు న్యాయవాది బాచిన హనుమంతరావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం విజయవాడలో జరిగిన మేధావుల చర్చా వేదికలో కేంద్ర బడ్జెట్ పై వికసిత భారత్ కార్యక్రమంలో కేంద్రమంత్రి మురగన్ తో కలసి న్యాయవాది బాచిన హనుమంతరావు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పలు కార్యక్రమాల గురించి, చర్చించారు. వీరితోపాటు న్యాయవాది జున్న శ్రీధర్ పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా బాధ్యతగా పనిచేయాలి

## మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ వాకా



మద్రిపూడి,మేజర్ న్యూస్ :అధికారులు,ప్రజాప్రతినిధులు,నాయకులు అందరం ప్రజా సమస్యలపై పార్టీలకు అతీతంగా పనిచేయాలని ఎంపీపీ వాకా వెంకటరెడ్డి సూచించారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడుతూ కూచిపూడి పాఠశాల వెనుక ఉన్న పాడుపడ్డ బావి ప్రమాదకరం గా ఉందని, విద్యార్థులు ప్రమాద బారిన పడే అవకాశం ఉందని,తమ దృష్టి కి వచ్చిందన్నారు.ఎన్ ఆర్ ఈ జి ఎస్ ద్వారా ఈ బావి పూడ్పించెందుకు చర్యలు చేపట్టాలని ఆ శాఖ ఏ పీ ఓ రాంబాబుకు సూచించారు.సీజనల్ వ్యాధుల దృష్ట్యా పారిశుధ్యం పై శ్రద్ధ వహించాలని కోరారు. కలుషిత తాగునీటి విషయం పై కొందరు సభ్యులు సభ దృష్టికి తేగా తాగు నీరు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆర్ డబ్లుఎస్ ఏ ఈ జయపాల్ ని ఆదేశించారు. గార్లపేట,వేమవరం గ్రామాలలో పారిశుధ్య సమస్య పై ఎంపీటీసీ సభ్యులు మాట్లాడారు. మద్రిపూడి, వేమవరం, జగ్గరాజు పాలెం, నరసరాజు పాలెం తదితర గ్రామాల్లో ఆర్ అండ్ బీ రోడ్డు లు చిద్రమై పోయాయని సర్పంచ్ లు ముప్పరాజు సుబ్బయ్య, యాళ్ళ రాణిలు తెలిపారు. ఆర్ అండ్ బీ అధికారిణి లక్ష్మి దీప్తి సమస్య పరిశీలించి చర్యలు చేపట్టుతామన్నారు. పశువుల కోసం షెడ్డు లు మంజూరు చేస్తామని, అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని పశు వైద్యాధికారిణి శ్రావణి కోరారు.ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ సుదీప, ఎం ఆర్ ఓ భూపతి, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీ లు,సర్పంచ్ లు పాల్గొన్నారు.

## భాష్యంలో తల్లిదండ్రుల దినోత్సవ వేడుకలు





మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలోని భాష్యం స్కూల్ నందు శనివారం ఘనంగా తల్లిదండ్రుల దినోత్సవం, విద్యా అవగాహన సదస్సును భాష్యం ప్రకాశం జోన్ జెడ్ఈఓ పి.కృష్ణ గణేష్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ కెవి నాగరాజు అధ్యక్షతన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రుల వద్ద విద్యార్థులు దీవెనలు తీసుకోవడం జరిగింది. అనంతరం విద్యా ప్రముఖతను వివరించడం జరిగింది. తల్లిదండ్రులకు వివిధ పోటీలను నిర్వహించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొని అందరినీ అలరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## పర్యావరణ పరిరక్షణకు ఎకో క్లబ్‌ల ఏర్పాటు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులతో కూడిన ఎకోక్లబ్బులు ఏర్పాటు చేస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి ఆర్.కొండారెడ్డి అన్నారు. శనివారం స్థానిక కస్తూర్బాగాంధీ విద్యాలయంలో శిక్షాసప్తాహ్ కార్యక్రమంలో భాగంగా విద్యాలయాన్ని పరిశీలించి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ కెజిబివిలో చురుకైన సీనియర్ విద్యార్థిని ఎకో క్లబ్ అధ్యక్షులుగా నలుగురు విద్యార్థినులు సభ్యులుగా ఉంటారని ఉపాధ్యాయ సిబ్బంది పర్యవేక్షణలో ఎకోక్లబ్బులు పనిచేస్తాయని ఆరోగ్యకరమైన జీవన విధానం సుస్థిర అభివృద్ధి గురించి విస్తృత ప్రచారం చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించాలని విద్యుత్ ఆదాచేయడం వ్యర్థపదార్థాలు తగ్గించడం నీటిసంరక్షణ ప్లాస్టిక్ పదార్థాలు నిర్మూలించడం లక్ష్యంగా ప్రతిఒక్కరు పనిచేయాలని సూచించారు. అనంతరం విద్యాలయం ఆవరణలో సిబ్బంది విద్యార్థినులతో ఎంఇఓ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ కొండారెడ్డి, ప్రత్యేక అధికారిణి షేక్ రేష్మా, సిబ్బంది, విద్యార్థినులు ఉన్నారు.

## బేటి బచావో- బేటి పడావో



ఉలవపాడు, మేజర్‌న్యూస్: బేటి బచావో బేటి పడావో కార్యక్రమం స్థానిక వెలుగు కార్యాలయంలో సిడిపిఓ టి.అరుణ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చర్యలు గురించి తెలిపారు. తహశీల్దార్ పి.యస్.వి.ఎస్ రామ్మూర్తి మాట్లాడుతూ పనిచేసే ప్రాంతాల్లో మహిళలపై లైంగిక చర్యలను ఎలా ఎదుర్కోవాలో గురించి వివరించారు. ఎంపీడీఓ ఎన్.విజయ మాట్లాడుతూ ఆడ పిల్లల చదువు ప్రాముఖ్యత గురించి చెప్పారు. బాలల సంరక్షణ అధికారి సిహెచ్ సమత మాట్లాడుతూ పనిచేసే ప్రాంతాల్లో మహిళలపై లైంగిక చర్యల చట్టం 2013, బాల్య వివాహ చట్టం, గృహ హింస చట్టం, బాలల హెల్ప్ లైన్ 1098, సఖి వన్ స్టాప్ కొత్త చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి కె.శ్రీనివాసులు సూపర్వైజర్స్, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు నారకొండ నారాయణస్వామి ఆరాధన మహోత్సవం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రెడ్డిగారికొత్తపల్లి గ్రామానికి సమీపంలో నారాయణస్వామి తపస్సుచేసిన నారకొండలో శ్రీ ధ్యాన నారాయణస్వామి దేవస్థానం నందు నారాయణస్వామి ఆరాధన మహోత్సవం వైభవంగా నిర్వహించబడునని నిర్వాహకులు పాశం పెద్దక్క, తోట రామయ్య, పి.రామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి పూజారి రోశిరెడ్డి, పి.సి.తిరిపాలు ఆధ్వర్యంలో పంచామృత అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం విశేషాలంకరణ హోమపూజలు నిర్వహించి మహానైవేద్యం సమర్పించబడునని అదేవిధంగా దాతలు దుత్తల శివారెడ్డి, శిరీష, దుత్తల మనీష్ కుమార్ రెడ్డి, లతారెడ్డి దుత్తల విష్ణువర్ధనరెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి మహాపూలాభిషేకం నిర్వహించబడునన్నారు. దాతలు పామూరు మండలం ఇనిమేర్ల వాస్తవ్యులు ఎనుమల నరసయ్య, ఆదిలక్ష్మమ్మ దంపతులు నల్లబోతుల ముసలయ్య సహకారంతో జాళ్లపాలెం శ్రీకోదండరామస్వామి భజనబృందంచే కులుకు భజన జడకోపు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడునని మధ్యాహ్నం దుత్తల పుల్లారెడ్డి, శేషమ్మ దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం అన్నియు నిర్వాహకురాలు పాశంపెద్దక్క అధ్వర్యంలో జరుపబడునని తెలిపారు. భక్తులు అశేషంగా ఆరాధన మహోత్సవంలో పాల్గొని స్వామివారిని నాగేంద్రస్వామి పుట్టను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి విజయవంతం చేయగలరని నిర్వాహకులు తెలిపారు.

## ఇంకొల్లు నివేదిత హైస్కూల్లో ఘనంగా రెడ్ కలర్ డే





ఇంకొల్లు, మేజర్‌న్యూస్: చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యను అందించడం కోసం నివేదిత హైస్కూల్లో ఎరుపు రంగు దినోత్సవం నిర్వహిస్తున్నట్లు అకడమిక్ డైరెక్టర్ ఏరువా సుబ్బరామిరెడ్డి, ప్రిన్సిపాల్ పోతినేని సుధాకర్ బాబు అన్నారు. శనివారం ఇంకొల్లు నివేదిత హైస్కూల్లో రెడ్ కలర్ డేను ఘనంగా నిర్వహించారు. ఎరుపు రంగు విశిష్టతను విద్యార్థులకు అర్థమయ్యేలా చిత్రాలను ప్రదర్శించారు. చిన్నారి విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ ఎరుపు రంగు దుస్తుల ధరించి అందరినీ ఆకట్టుకున్నారు. ఎరుపు రంగు ఉన్న వస్తువులను, పూలను, ఫలాలను బొమ్మల రూపంలో ప్రదర్శించారు. చిన్నారులను విద్యకు చేరువ చేయడం కోసం నివేదిత హైస్కూల్లో చేస్తున్న పలు కార్యక్రమాలను విద్యార్థుల తల్లిదండ్రులు , పలువురు అభినందిస్తున్నారు.



## అబ్దుల్ కలాంకు ఘన నివాళులు

అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో స్థానిక రోటరీ కార్యాలయంలో భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం 9వ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు.రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ అబ్దుల్ కలాం గారికి నీతి, నిజాయితీలే ఆస్తులని, మంచికి మారు పేరని, అగ్ని, పృథ్వి క్షిపణుల సృష్టి కర్తని, ఫోక్రాన్ అణు పరీక్షలో కీలక సూత్రధారని, మంచి ఉపాధ్యాయుడని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు , ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, అసిస్టెంట్ గవర్నర్ షేక్ మహమ్మద్ రఫీ,పూర్వ అధ్యక్షులు చిన్ని మురళీ కృష్ణ, డాక్టర్ ఉబ్బా దేవపాలన, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి, పసుపులేటి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రకృతిని సంరక్షించటం అందరి బాధ్యత

అద్దంకి, మేజర్ న్యూస్: ప్రకృతిని సంరక్షించటం అందరి బాధ్యతగా మొక్కలు నాటాలని కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్ పరుచూరి శ్రీనివాసరావు అన్నారు. ఏక్ పెట్ మా కే నామ్ కార్యక్రమంలో భాగంగా సింగరకొండ వద్ద ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం పలు రకాల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం సింగరకొండ శక్తి కేంద్రం ఇంచార్జ్ మండల కన్వీనర్ ఎంఎల్ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్ పరుచూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గత నెల 5వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏక్ పెట్ మా కే నామ్ కార్యక్రమాన్ని ప్రారంభించి మొక్కలు నాటారని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ప్రకృతిని సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు మా రెడ్డి కృష్ణారెడ్డి, శ్రీరామ్ రామలింగేశ్వరరావు, తిరుపతి రెడ్డి, బాపయ్య, ఆనంద్, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## సురక్షితంగా బాలిక కుటుంబ సభ్యులకు అప్పగింత



బేస్తవారిపేట, మేజర్ న్యూస్: పట్టణంలో తప్పిపోయి తిరుగుతున్న బాలికను ఎస్ఐ నరసింహారావు ఆధ్వర్యంలో సురక్షితంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో బాలికను ఉంచారు. పోలీసులు బాలిక ఫోటోలు వైరల్ చేయగా గుర్తించిన కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చి పోలీసులను ఆశ్రయించారు. వివరాలను తెలుసుకున్న ఎస్సై నరసింహారావు బాలికను బాలిక తల్లికి సురక్షితంగా అప్పగించారు. చిన్నపిల్లల్ని జాగ్రత్తగా చూసుకోవాలని బాలిక తల్లికి ఎస్సై నరసింహారావు కౌన్సిలింగ్ ఇచ్చి ఇంటికి పంపారు.

# విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహనకలిగి ఉండాలి

కందుకూరు, మేజర్‌న్యూస్: నెల్లూరు జిల్లా ఉపరవాణా కమిషనరు బి చందర్ ఆదేశముల మేరకు ఓవి రోడ్ లోని వివేకా డిగ్రీ కళాశాల నందు రహదారి భద్రత పై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమములో భాగంగా కందుకూరు మోటారు వాహనముల తనిఖీ అధికారి ఎస్ కె యండి రఫీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ విలువైన జీవితాన్ని కాపాడుకోవడానికి ట్రాఫిక్ రూల్స్ ను విధిగా పాటించాలని అక్కడి విద్యార్థిని విద్యార్థులకు ట్రాఫిక్ నియమ నిబంధనలను గురించి, రోడ్డు సేఫ్టీ అంశాల గురించి, హెల్మెట్ యొక్క ప్రాధాన్యత గురించి సువివరంగా తెలియజేశారు. విద్యార్థులు, యువకులు అధిక స్పీడ్ తో వాహనాలు నడపడం మిక్కిలి ప్రమాదకరమని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఆర్టిఏ నిబంధనలకు లోబడి ప్రతి పౌరుడు వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమములో భాగంగా అసిస్టెంట్ మోటారు వాహనముల తనిఖీ





అధికారి యస్ మల్లికార్జున రెడ్డి ట్రాఫిక్ నిబంధనల గురించి విద్యార్థులకు వివరిస్తూ ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, మోటార్ సైకిల్ నడుపునపుడు విధిగా హెల్మెట్ ధరించవలెనని, ఏదైనా రోడ్ ప్రమాదం సంబవిచినప్పుడు ఆ ప్రమాదంలో ఉన్నవారిని మానవతా దృక్పథంతో స్పందించి త్వరితగతిన వారికి వైద్యసహాయము అందించే విధంగా ఉండినచో మరణముల సంఖ్య తగ్గించ వచ్చునని తెలియచేసారు. అనంతరం రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను ఏ విధంగా రక్షించాలి అనే అంశంపై 108. సిబ్బందితో కలిసి ఆయన విద్యార్థులకు డెమోను నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు, విద్యార్థినీ విద్యార్థులు, మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



పంగులూరు, మేజర్ న్యూస్: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని అందరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని జిల్లా విద్యాశాఖ అధికారి గల్లా వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం పంగులూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన తల్లి, బిడ్డల చేత మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా వెంక టేశ్వర్లు మాట్లాడుతూ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగంగా తల్లి, బిడ్డల చేత మొక్కలు నాటించే కార్యక్రమం చేపట్టామని, తల్లి, బిడ్డ కలిసి మొక్క నాటటమే కాకుండా, ఆ మొక్కను బ్రతికించి, దాని ఎదుగుదలకు కూడా కృషి చేయాలని ఆయన కోరారు. శిక్ష సప్తాహ్ కార్యక్రమం ఈనెల 22వ తేదీ నుండి ప్రతి పాఠశాలల్లో కార్యక్రమం జరుగుతుందని ఆయన చెప్పారు. ప్రతి పాఠశాలలో తల్లి, బిడ్డలు కలిసి ఒక మొక్క నాటాలని ,ఆ మొక్కను ప్రతిరోజు నీళ్లు పోసి పెంచి దాని ఎదుగుదలకు కృషి చేయాలి అన్నారు. సోమవారం నాడు ప్రతి పాఠశాలలో తిధి భోజనాలు జరుగుతాయని, డోనరులను పిలిచి మధ్యాహ్నం భోజనం తో పాటు, వారు ఏదైనా తీసుకువచ్చే స్పెషల్ తినుబండారాలతో అందరూ కలిసి భోజనం చేయాలన్నారు. ఇది కేంద్ర ప్రభుత్వ కార్యక్రమం కాబట్టి దేశవ్యాప్తంగా అన్ని పాఠశాలలను ఈ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. ఈ తిధి భోజనాల కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పాఠశాలకు ప్రతిరోజు వెళ్లాలనే ఆసక్తి కలుగుతుందని, తమ పిల్లలను బడికి పంపాలనే కోరిక కూడా తల్లిదండ్రులకు కలుగుతుందని విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రతి విద్యార్థి పాఠశాలకు ప్రతిరోజు తప్పనిసరిగా హాజరు కావాలని, తల్లిదండ్రులు కూడా తమ బిడ్డలను పాఠశాలకు ప్రతిరోజు హాజరయ్యే విధంగా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంగులూరు మండల విద్యాశాఖ అధికారులు కె .నాగభూషణం, జి. వీరాంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొప్పోలు రమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లులు పాల్గొన్నారు.



## ఫీజు కట్టలేని విద్యార్థులకు తోడ్పాటు

కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తిక్కవరపు రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల గత సంవత్సరము ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం కాలేజీ టాపర్‌గా నిలిచిన బసిరెడ్డి పాలానికి చెందిన కుడుముల అఖిల తన తల్లిదండ్రుల సహకారంతో కళాశాలలో ఎవరైనా విద్యార్థులు ఫీజులు కట్టలేని వారు ఉన్నచో వారికి తోడ్పాటునందించుటకు అఖిల తల్లిదండ్రులు పదివేల రూపాయల నగదును కళాశాల ప్రిన్సిపల్ ఓరుగంటి వెంకటేశ్వరరావుకు అందించారు. ఈ సందర్భముగా ప్రిన్సిపాల్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థి యొక్క గొప్ప దాన గుణానికి అభినందించారు. అఖిల తండ్రి రమేష్ రెడ్డి మాట్లాడుతూ చాలామంది విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు కార్పోరేట్ కళాశాల మోజులో పడి డబ్బులు వృధా చేసుకుంటున్నారని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు చదువు క్రమశిక్షణ చాలా బాగా ఉన్నదని అందువలననే మా కూతురికి 966 మార్కులు సాధించి మా గ్రామం నందు చదువుకుంటున్న విద్యార్థులందరిలో మెరుగైన మార్కులు సాధించినదని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలోగణిత అధ్యాపకులు కాశీరత్నం భౌతిక శాస్త్రం అధ్యాపకురాలు మాధవి రసాయన శాస్త్రం అధ్యాపకులు రాజశేఖర్ హిందీ అధ్యాపకురాలు పరుచూరి ఉష మిగిలిన అధ్యాపకులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

పంగులూరు, మేజర్ న్యూస్: అన్ని శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసే మండల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ తేళ నాగమ్మ అన్నారు. పంగులూరు మండల సర్వసభ్య సమావేశం శనివారం పంగులూరు ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగింది. అధికారులు వారి శాఖలో చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు.ఈ సమావేశంలో ఎలాంటి తీర్మానాలు కానీ నిర్ణయాలు గాని చేయలేదు. కేవలం అధికారుల సమీక్షలు జరిగాయి. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివయ్య మాట్లాడుతున్న సందర్భంలో అలవలపాడు ఎంపీటీసీ షేక్ హుస్సేన్ బి మాట్లాడుతూ, తమ గ్రామ పంచాయతీలో జరిగే ఏ కార్యక్రమానికి తనను పిలవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధి కోసం జరిగే నిర్ణయాలలో ఎంపీటీసీ కూడా అవకాశం ఇవ్వాలన్నారు. గ్రామంలో ఇటీవల ఐదు బోర్లు మంజూరు అయితే వాటిని ప్రజలకు అవసరం లేని చోట వేశారని, వీటివలన ఉపయోగం లేదన్నారు. ప్రజలకు నిరంతరం ఉపయోగపడే చోట రెండు బోర్లు చెడిపోయి ఉంటే ఎన్నిసార్లు కబురంపిన వాటి మరమ్మతులు చేపట్టలేదని విమర్శించారు. అధికారులు ఈ బోర్లు విషయమై పరిశీలించాలని ఆమె కోరారు. అలవలపాడు గ్రామంలో దోమలు ఎక్కువగా ఉన్నాయని, పంచాయతీ ద్వారా దోమల నివారణ కార్యక్రమం చేపట్టాలన్నారు. అలవలపాడు గ్రామపంచాయతీ ఇన్చార్జి సెక్రెటరీ వేముల రాజేష్ మాట్లాడుతూ తాను నాలుగు రోజుల క్రితమే ఇన్చార్జి సెక్రటరీగా అలవలపాడు గ్రామపంచాయతీకి బాధ్యతలు తీసుకున్నానని, బోర్ల విషయంలో తనకు ఏమీ తెలియదని చెప్పారు. ఆ విషయమై గ్రామంలో పరిశీలన చేసి అధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఆయన చెప్పారు. ఎంపీడీవో మ్యాథ్యూ బాబు మాట్లాడుతూ, మండల స్థాయి అధికారులు గ్రామాల్లో ఏమేం జరుగుతుంది నిరంతరం పరిశీలన చేయాలని, సమస్యలు ఉంటే ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. గ్రామాల్లో పారిశుధ్య పర్యవేక్షణ కోసం పారిశుద్ధ్య కమిటీలను ఏర్పాటు చేస్తామని ఈ కమిటీల ద్వారా గ్రామంలో జరిగే పారిశుధ్య పనులు పరిశీలించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో దోమలు ఈగలు లేకుండా చేసేందుకు పంచాయతీలు పారిశుధ్య పనులను ముమ్మరం చేయాలన్నారు. మండల ఉపాధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మండల అభివృద్ధిలో అధికారులందరూ కీలకపాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తేళ్ల నాగమ్మ, జడ్పిటిసి రాయిని





ప్రమీల, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



# పొంచి ఉన్న ప్రమాదం

## స్పందించిన ఎమ్మెల్యే ఏలూరి

పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరు మండలం బోడవాడ రమణాయపాలెం ప్రధాన రహదారి సైడ్ బర్మ్స్ సరిగ్గా లేకపోవడంతో రోడ్డు కోతకు గురై పూర్తిగా దెబ్బతింది. దీంతో రాత్రి వేళ తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనికి తోడు చిన్నపాటి వర్షాలకు రోడ్డు పక్కన నీరు నిలవడంతో రోడ్డు కుంగిపోతుంది. ఎదురు ఎదురుగా వాహనాలు వచ్చే సమయంలో రోడ్డు కుంగిపోవడంతో ప్రమాదకరంగా మారింది. ఈ సమస్యను గుర్తించిన స్థానికులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే ఏలూరి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎమ్మెల్యే ఏలూరికి వివరించారు.



# వెంకన్న స్వామి సన్నిధిలో దారపనేని

పామూరు, మేజర్‌న్యూస్: కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని శనివారం ఏఎంసీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం రామాపురం గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, సతీమణి పద్మ, కుమారులు తేజ కృష్ణ, చైతన్య కృష్ణ శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. సొంత నిధులతో రామాపురంలో ప్రతిష్టాత్మకమైన దేవస్థానాన్ని పెండ్యాల సూర్యనారాయణ నిర్మించడం అభినందనీయమని దారపనేని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. దేవస్థాన నిర్వాహకులు దారపనేని కుటుంబ సభ్యులకు శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# రాష్ట్ర స్థాయి ‘రోప్ స్కిప్పింగ్ పోటీలకు’ దోర్నాల విద్యార్థులు ఎంపిక

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుచున్న విద్యార్థిని, విద్యార్థులు కె.అఖిల్, పి.వసంత్, బి.చరత్ కుమార్, (6వ తరగతి), కె.కృష్ణవేణి బాయి, జి.రిషి, వి.అంజలి (7వ తరగతి), షేక్ ఆసిఫా (8వ తరగతి), యం.విజయలక్ష్మి, ఎస్.మిరియం (9వ తరగతి)లు జిల్లా స్థాయిలో జరిగిన రోప్ జంప్ స్కిప్పింగ్ (సైక్లింగ్, డబుల్ బౌన్స్) అండర్-12, 14 విభాగ పోటీల్లో ప్రతిభను కనపరిచి ‘రాష్ట్ర స్థాయి‘ రోప్ జంప్ స్కిప్పింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్.వి.నారాయణ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు పి.రామానాయక్, హెచ్.రామా నాయక్ తెలిపారు. ఈ నెలలో ఒంగోలు నందు నిర్వహించిన జిల్లా స్థాయి స్కిప్పింగ్ పోటీల్లో పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. రాష్ట్ర స్థాయి రోప్ జంప్ స్కిప్పింగ్ పోటీలు ఈ నెల 28వ తేదీన నంద్యాల్లోని ప్రదమానంది ఆలయం నందు రాష్ట్ర స్థాయి రోప్ జంప్ స్కిప్పింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో బాలబాలికలు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతిభను ప్రదర్శించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన బాల, బాలికలు వసంత్, చరత్, కృష్ణవేణి బాయి, అఖిల్, రిషి, అంజలి, విజయలక్ష్మి, ఆసిఫా, మిరియంలను, శిక్షణ ఇచ్చి రాష్ట్ర స్థాయి పోటీలకు తీర్చిదిద్దిన వ్యాయామోపాధ్యాయులు పి.రామా నాయక్, హెచ్.రామా నాయక్‌లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.వి.నారాయణరెడ్డి, స్టాఫ్ సెక్రటరీ నాగమూర్తి, ఉపాధ్యాయులు కిరణ్ కుమార్, యోగా మాస్టర్స్ ఎ.మహేష్ రెడ్డి, ప్రేమ్చంద్, ఉపాధ్యాయేతర సిబ్బంది, గ్రామస్తులు అభినందనలుతెలిపారు.



# అంగన్వాడీ కేంద్రాల తనిఖీ



కంభం, మేజర్‌న్యూస్: శనివారం ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి కందులాపురం గ్రామ పంచాయతీలోని అంగన్వాడి సెంటర్‌ను తనిఖీ చేయడం జరిగింది. సదరు సెంటర్ నందు ఫ్లోరింగ్ నాకు సంబంధించిన బండలు కృంగిపోయి పిల్లలకు చాలా ఇబ్బందిగా ఉంది. మరి సదర సెంటర్ నందు వాటిని రిపేర్ చేయించడానికి సంబంధిత అంగన్వాడి సిడిపిఓకి నా రిపోర్టు పంపించడం జరుగుతుంది. అలాగే కందులాపురం పాఠశాలను కూడా తనిఖీ చేయడం జరిగింది. పిల్లలకు మిడ్ డే మీల్స్ కింద చేస్తున్న వంటను పరిశీలించడం జరిగింది. వంట చేసే వాళ్ళకి కొన్ని సూచనలు ఇవ్వడం జరిగింది. శనివారం పాఠశాలలో మెనూ ప్రకారం పాయసం చేయడం జరిగింది. చాలా రుచికరంగా ఉన్నది. అలాగే కందులపురం వన్ సచివాలయాన్ని కూడా తనిఖీ చేయడం జరిగింది. ప్రస్తుతం ప్రభుత్వం చేపట్టిన ఓడిఎఫ్ సర్వేను క్వాలిటీగా త్వరగా పూర్తి చేయుటకు సిబ్బందికి సూచనలు జారీ చేయడం జరిగింది. అలాగే ఆర్బికే ను కూడా సందర్శించడం జరిగింది. వెటర్నరీ డిపార్ట్మెంట్‌కు సంబంధించి రిజిస్టర్లు మెడిసిన్స్, పశువులకి వారు అందించే సేవల గురించి తెలుసుకోవడం జరిగింది. అలాగే వారికి సూచనలు చేయడం జరిగింది.

# ప్రభుత్వ వైద్యశాలలో పండ్లు పంపిణీ



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: భారతరత్న డాక్టర్ ఏ.పీ.జే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా బిజెపి మైనార్టీ మోర్చా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ షేక్ షబానా మార్కాపురంలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలను సందర్శించి అక్కడ ఉన్న క్షతగాత్రులకు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులకు పండ్లు పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా షబానా మాట్లాడుతూ డాక్టర్ ఏ.పీ.జే అబ్దుల్ కలాం లాంటి గొప్ప ఉపాధ్యాయుడు, అద్భుతమైన ప్రేరేపకులు, అత్యుత్తమ శాస్త్రవేత్త సైన్స్ రంగంలో మరియు ప్రజా జీవితంలో చెరగని ముద్రను వేసుకున్నారు. ఆయన ఆదర్శాలు విలువలు నేటి తరానికి స్ఫూర్తిదాయకంగా నిలిచాయి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ వైద్యశాల ప్రిన్సిపల్, సెక్రటరీ, వైద్యులు వారి సిబ్బంది పాల్గొన్నారు.



# వీల్ చైర్ అందచేసిన ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని నల్లబండబజారు, 17వ వార్డులో పూర్తి అంగ వైకల్యంతో బాధపడుతున్న టీడీపీ కార్యకర్త షేక్ బాషా (ఎస్.కె) సతీమణి రమీజాబీని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోదరుడు కృష్ణ కిషోర్ పరామర్శించి వారికీ వీల్ చైర్‌ను అందచేశారు. తెలుగుదేశం అధికారంలోకి రాగానే పూర్తి అంగవైకల్యం ఉన్న వారికీ రూ.15 వేలు అందచేస్తున్నామని, భవిష్యత్తులో తమ కుటుంబానికి ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, తెలుగుదేశం ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు. టీడీపీ నాయకుడి తండ్రిని పరామర్శించిన కృష్ణ కిషోర్ గిద్దలూరు పట్టణంలోని నల్లబండబజారులో పార్లమెంట్ అధికార ప్రతినిధి షేక్ మహబూబ్ బాషా (పెద్ద బాషా) తండ్రి ఖాదర్ వలి ఆనారోగ్యంతో బాధపడుతూ విశ్రాంతి తీసుకొనుచుండగా వారిని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోదరుడు కృష్ణ కిషోర్ పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు షేక్ షేక్షావలి, చింతలపూరి బాలరాజు, గుర్రం దానియేలు, అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, కమతం శ్రీనివాసులు, ఉలాపు బాల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



# అబ్దుల్ కలాంకు బిజెపి నేతలు ఘన నివాళి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణ భారతీయ జనతా పార్టీ ఆఫీస్ లో పట్టణ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి తెలియ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ అబ్దుల్ కలామ్ 1931 అక్టోబర్ 15 జన్మించిన ఆయన నిరుపేద కుటుంబమ్ చెందిన ఆయన పేపర్ బాయ్‌గా కుటుంబ పోషణలో తండ్రికి తోడ్పాటు అందించారు. 2002 నుండి 2007 వరకు దేశ అధ్యక్షులు గా పనిచేసారు, ప్రజలు దేశం ముఖ్యం అని భావించేవారు. రెండ సారి రాష్ట్రపతి అవకాశం వచ్చినా త్రున ప్రాయంగా తిరస్కరించారు. ఆయన సేవలను గుర్తించి భారతరత్న బిరుదుతో సత్కరించడం జరిగింది. ఇస్రోలో వర్క్ చేస్తూ శాటిలైట్ పితామహుడుగా పేరుపొందారని, ఆయన అందరికీ స్ఫూర్తిగా భావించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టేమల్ల పుల్లయ్య, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, రాచర్ల మండలం అధ్యక్షులు మీనగా రాజగోపాల్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు ఏం.రమణ, పట్టణ జనరల్ సెక్రటరీ మునగనూరి రామకృష్ణ, వేమూరి శ్రీనివాసులు పాల్గొనడం జరిగింది.

# ఔషధ మొక్కల పరిరక్షణ మనందరి బాధ్యత

అద్దంకి, మేజర్ న్యూస్ : ఔషధ మొక్కల పరిరక్షణ మనందరి బాధ్యత అని మండల విద్యాశాఖ అధికారి డి గంగాధర్ రావు అన్నారు.ఐ ఈ ఈ ఆర్ డి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జాతీయ ఔషధ మొక్కల బోర్డు ఆయుష్ మంత్రిత్వశాఖ న్యూఢిల్లీ వారి ఆర్థిక సౌజన్యముతో బాపట్ల మరియు ప్రకాశం జిల్లాలో ఉన్నటువంటి 25 స్కూళ్లలో ఔషధ మొక్కలు నాటే కార్యక్రమం శనివారం జరిగింది.మండల పరిధిలోగల తిమ్మాయపాలెం, బొమ్మనంపాడు, విప్పర్ల వారిపాలెం, పాఠశాలల్లో మండల విద్యాశాఖ అధికారులు డి.గంగాధర్ రావు, బి.సుధాకర్ రావు ప్రారంభించారు. వేప, తులసి, అలోవీర, అశ్వగంధ, బ్రహ్మి, ఉసిరి, తమలపాకు, ఎర్రచందనం, ఇన్సూరెన్స్ప్లాంట్, రణపాల, నల్ల పసుపు, పుదీనా, సన్న ఔషధ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఐఈఈఆర్డి సేవా సంస్థ అధ్యక్షులు బి. కిరణ్ చంద్ మాట్లాడుతూ మనపూర్వీకులు వైద్య విధానములో ఔషధం మొక్కలు కీలక పాత్రను పోషించాయని నేటి సమాజంలో ఔషధమొక్కల పై ప్రజలకు అవగాహన లేకపోవడం వలన అనారోగ్య పాలవుతున్నారని తెలియపరిచారు.నేటి సమాజంలో ఔషద మొక్కలపై ప్రజలకు మరియు విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహనకల్పించే విధంగా రాబోయే రోజుల్లో ఆయుర్వేదంలో నిష్ణాదితులు అయినటువంటి వైద్యులతో ఉచిత అవగాహన శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలందరినీ కూడా ఆరోగ్యవంతులుగా చేయడమే ఐ ఈ ఈఆర్ డి లక్ష్యమని తెలిపారు. అద్దంకి పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రైవేటు పాఠశాలలు మరియు దేవాలయాలు ప్రార్థన మందిరాలు మసీదులలో మరియు పబ్లిక్ ప్రదేశాలలో మొక్కలు పెంచడానికి ఆసక్తి కలిగిన వారు ఈ 9908546227 ఫోన్ నెంబర్ కు తెలియపరచినట్లయితే ఉచితంగా మొక్కలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు.





## మంత్రి స్వామిని కలిసిన నూతన ఎస్పీ దామోదర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, విభిన్న ప్రతిభా వంతులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ, సచివాలయం, గ్రామ వాలంటీర్ శాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామిని శనివారం ప్రకాశం జిల్లా నూతన ఎస్పీ ఏఆర్ దామోదర్ మర్యాద పూర్వంకగా కలిశారు. తూర్పు నాయుడు పాలెంలోని మంత్రి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా మొక్కను గుచ్ఛం అందజేశారు. అనంతరం పలు విషయాలు మాట్లాడుకున్నారు.

## హైకోర్టు జడ్జి శ్రీనివాసరెడ్డిని కలిసిన ఎస్పీ దామోదర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: శనివారం ఒంగోలుకు విచ్చే సిన రాష్ట్ర గౌరవ హైకోర్టు జడ్జి, ప్రకాశం జిల్లా కోర్టు అడ్మినిస్ట్రేటివ్ జడ్జి శ్రీనివాస రెడ్డిని జిల్లా నూతన ఎస్పీ ఏఆర్ దామోదర్ కలిశారు. నగరంలోని ఎన్ఎస్పీ అతిథి గృహంలో కలిసి మొక్కను అందజేశారు. అనంతరం పలు విషయాలు మాట్లాడుకున్నారు.

## శభాష్ 'జడా'

### ఒంగోలులో నిర్విరామంగా 'డొక్కా సీతమ్మ' నిత్య అన్నదానం

### నాగేంద్ర యాదవ్‌ను అభినందించిన మంత్రి నాదెండ్ల మనోహర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులో నిర్విరామంగా కొనసాగుతున్న 'డొక్క సీతమ్మ' నిత్య అన్నదాన కార్యక్రమంపై జనసేన పార్టీ రాష్ట్ర పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహన్ హర్షం వ్యక్తం చేశారు. అన్నదానాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్న జనసేన జిల్లా ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ జడా బాల నాగేంద్ర యాదవ్‌ను అభినందించారు. శనివారం హైదరాబాద్‌లోని మంత్రి మనోహర్ నివాసంలో జడా మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో మంత్రిని సత్కరించారు. అనంతరం ఇరువురు పలు విషయాలు మాట్లాడుకున్నారు. జనసేన అధినేత, డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ మాటలను ఆదర్శంగా తీసుకొని ఒంగోలులోని నిర్విరామంగా డొక్కా సీతమ్మ పేరుతో నిత్య అన్నదానం చేయడం ఎంతో అభినందనీయమని మంత్రి అన్నారు. జనసేన పార్టీ మీ అన్నీ విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. త్వరలో ఒంగోలు వస్తానని, వచ్చిన సమయంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొంటానని మంత్రి మనోహన్ జడాకు తెలియజేశారు.

## బాల సదన్, శిశు గృహను సందర్శించిన కలెక్టర్ అన్సారియా





ఒంగోలు, మేజర్‌న్యూస్:జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా నగరంలోని బాలసదన్, శిశు గృహను సందర్శించారు. ముందుగా శిశు గృహను సందర్శించి చిన్నారులను ఎత్తుకున్నారు. ఎంత కాలం నుండి పిల్లలు శిశు గృహంలో ఉంటున్నారు, వారి తల్లిదండ్రుల వివరాలు, దత్తతకు ఎంత మంది పిల్లలు అర్హత కలిగి ఉన్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. దత్తత పక్రియ త్వరగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే బాల సదన్‌లోని పెద్దల పిల్లల వివరాలను తెలుసుకున్నారు. బాల సదన్‌లోని ఒకపాల చదువుకొనుటకు ఆసక్తి చూపగా జరుగుమల్లిలోని కెజీబివిలో 9వ తరగతి సీటును కేటాయించారు. అదే విధంగా మిగిలిన పిల్లలతో కూడా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బాల సదన్‌లోని పిల్లలు ఖచ్చితంగా విద్యార్ధులు అందరూ స్కూల్‌కు వెళ్లవల్సిందని, ఎవ్వరూ హోంలో ఖాళీగా ఉంచొద్దని, అలాగే చదువుకొని పిల్లలను స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల్లో జాయిన్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిడి ఐసిడిఎస్ కె. మాధురి, జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారి పి. దినేష్ కుమార్ పాల్గొన్నారు.

## డిపార్ట్‌మెంట్ పరీక్షలను పగడ్భందీగా నిర్వహించాలి : డిఆర్వో



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఏ.పి.పి.ఎస్.సి ఆధ్వర్యంలో నిర్వహించే డిపార్ట్ మెంట్ పరీక్షలను ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని డి.ఆర్.ఓ విశ్వేశ్వరరావు చెప్పారు. ఈ నెల 28వ తేదీ నుంచి ఆగస్టు రెండవ తేదీ వరకు డిపార్ట్మెంట్ పరీక్షలు (2024 మే సెషన్) జిల్లాలోని 4 కేంద్రాలలో జరుగనున్నాయి. ఈ నేపధ్యంలో వీటిని పకడ్బందీగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై శనివారం ప్రకాశం భవనంలో ఆయన ఆధ్వర్యంలో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం జరిగింది. మార్కాపురంలోని కృష్ణ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, ఒంగోలులోని రైజ్ కృష్ణసాయి ప్రకాశం గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్, నేషనల్ కౌన్సిల్ ఫర్ ది చర్చి సోషల్ యాక్షన్ ఇండియా, బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ కేంద్రాలలో జరిగే ఈపరీక్షలకు మొత్తం 1827మంది హాజరు కానున్నారు. ఆబ్జెక్టివ్ పరీక్షలు ఉదయం సెషన్లో 10 నుంచి 12 గంటల వరకు, సాయంత్రం సెషన్లో 3 నుండి 5 గంటల వరకు, డిస్క్రిప్టివ్ పరీక్షలు ఉదయం సెషన్లో 10 గంటల నుండి ఒంటి గంట వరకు, సాయంత్రం సెషన్లో 3గంటల నుండి 6 గంటల వరకు జరగనున్నాయి. ఈ నేపధ్యంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పరీక్షా కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా, ఆయా ప్రాంగణాలలో ప్రాధమిక వైద్య శిబిరాలు, శానిటేషన్, తాగునీటిపై సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలని డి.ఆర్.ఓ. సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని పోలీసు అధికారులకు చెప్పారు. సెల్ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు పరీక్షా కేంద్రాలలోకి అమమతి లేదని, విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతే పరీక్షా కేంద్రాలలోకి అనుమతించాలని ఆయన స్పష్టం చేశాయ. స్క్రైబ్ అవసరమైన అభ్యర్థులకు ఆయా పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లే సమకూర్చాలని డి.ఆర్.ఓ. చెప్పారు. పరీక్షల రోజులలో విద్యార్థులకు అవసరమైన రవాణా సౌక ర్యాలపైనా దృష్టి పెట్టాలని ఆర్.టి.సి. అధికారులకు ఆయన సూచించారు. ఈ సమావేశంలో డి.ఎం.హెచ్.ఓ. సురేష్ కుమార్, ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. డిఎంఓ. శ్రీనివాసులు, ఏ.పి.సి.పి.డి.సి.ఎల్. డి.ఈ.ఈ ఏ.పద్మావతి, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ జస్వంతరావు, ఏ.పి.పి.ఎస్.సి. అధికారులు, పోలీసు, పంచాయతీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చనిపోయిన వారికి భారత రత్నాలు

### బతికున్న వారికి ఆకలి కేకలు, ఆత్మహత్యలా...?

### కార్పొరేట్ శక్తులకు దూచిపెట్టడమే లక్ష్యంగా కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులు

### ఈనెల 29న కలెక్టరేట్ ఎదుట బడ్జెట్ ప్రతుల దగ్ధం

### మీడియాతో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు

ఒంగోలు, మేజర్‌న్యూస్: దేశంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరల కోసం శ్రమించిన రైతు బంధువులు మాజీ ప్రధానమంత్రి చౌదరి చరణ్ సింగ్, డాక్టర్ స్వామినాథన్లకు మృతి చెందిన తర్వాత డాక్టరేట్స్ ఇచ్చి బతికున్న రైతులు, వ్యవసాయ కూలీలకు ఆకలి కేకలు, ఆత్మహత్యలు మిగిల్చేలా కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉందని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒంగోలు మల్లయ్య లింగం భవనంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి కేటాయింపులు నిరసనగా ఈనెల 29వ తేదీన బడ్జెట్ ప్రతులను దహనం చేయటం జరుగుతుందని పేర్కొన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే దిశగా పాలన సాగిస్తున్నాయన్నారు. అందులో భాగంగానే మూడు నల్ల వ్యవసాయ చట్టాలను దొడ్డి దాటిన తీసుకువచ్చారన్నారు. దేశవ్యాప్తంగా రైతాంగం నుంచి వచ్చిన నిరసనల ధాటికి తట్టుకోలేక దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పటమే కాకుండా, మూడు నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తున్నట్టు రాతపూర్వమైన హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ లలిత కుమారి మాట్లాడుతూ కేంద్రం వ్యవసాయ రంగం ఉత్పత్తులు ఉత్పాదకత పెంచాలని బడ్జెట్‌లో చెప్పిందని, కేటాయింపులు తగ్గించి ఉత్పాదక పెంచమనడం అర్థం లేనిదని అన్నారు. బీహార్‌కు గ్రాంటు రూపంలో భారీగా నిధులిచ్చిన కేంద్రం రాష్ట్ర రాజధాని నిర్మాణానికి రూ.15 వేల కోట్లు అప్పు సమకూర్చుతామని చెప్పడం బాధాకరమన్నారు. ఈ నెల 29న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే బడ్జెట్ల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత భూమి సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పివిఆర్ చౌదరి, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కంకణాల ఆంజనేయులు, పాటిబండ్ల సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.



## కేఆర్ సూర్యనారాయణకే మా సంపూర్ణ మద్దతు

### ఆస్కార్‌రావుకి సంఘానికి ఎలాంటి సంబంధం లేదు

### ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కిరణ్‌కుమార్‌రెడ్డి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నుండి బహిష్కరించబడిన జి. ఆస్కారావు, డి. శ్రీకాంత్ రాజులు మీడియా సమావేశం పెట్టి రాష్ట్ర అధ్యక్షులు కేఆర్ సూర్య నారాయణని అధ్యక్షునిగా బహిష్కరిస్తున్నామని అనడం హాస్యాస్పదంగా ఉందని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ కిరణ్ కుమార్‌రెడ్డి, వరకుమార్ అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు సూర్య నారాయణకు మా సంపూర్ణ మద్దతు ఉంటుందని శనివారం పత్రికా ప్రకటన ద్వారా స్పష్టం చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఏజిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లేకుండా విజయవాడలో మీడియా సమావేశం నిర్వహించి కేఆర్ సూర్య నారాయణని బహిష్కరించామ నడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గత వైసిపి ప్రభుత్వంతో అంట కాగుతూ ఉద్యోగస్తుల ఆర్థిక ప్రయోజనాలు దెబ్బతినేలా ఐక్యవేదిక సమావేశాలకు హాజరు కాకుండా వైయస్ జగన్మోహన్ రెడ్డి వైసీపీ పార్టీకి లాభం చేకూరే లాగా జి.ఆస్కారావు ప్రవర్తించిన తీరు అందరికీ తెలుసు అన్నారు. మీ నిజ స్వరూపాన్ని గమనించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు, జిల్లాలు మిమ్మలని బహిష్కరించిన తర్వాత ఇటువంటి మీడియా సమావేశాలు నిర్వహించడానికి మీకు అర్హత లేదని తెలియజేస్తున్నామన్నారు. సంఘ వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడటం జిల్లాల వారీగా ఎన్నికల్లో వైసీపీ పార్టీకి అనుకూలంగా వ్యవహరించాలని మీరు చేసిన ప్రచారం గురించి ఎవరు మర్చిపోలేదని తెలియజేస్తున్నామన్నారు. కేఆర్ సూర్య నారాయణ నాయకత్వం పట్ల సంపూర్ణ విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నాం శ్రీ కేఆర్ సూర్యనారాయణ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేస్తుమన్నారు.

# ప్రత్యేక గ్రామంగా మైలుచర్ల అభివృద్ధికి కృషి: ఆర్డీఓ





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని వి.బైలు పంచాయతీ పరిధిలో అటవీ ప్రాంత గ్రామమైన మైలుచర్లను ప్రత్యేక గ్రామం క్రింద తీసుకొని అభివృద్ధికి కృషి చేస్తానని కనిగిరి ఆర్‌డిఓ జాన్‌ఇర్విన్ తెలిపారు. శనివారం మైలుచర్ల గ్రామాన్ని ఆయన సందర్శించారు. ఈసందర్భంగా గ్రామంలోని పురాతన కాలంలో రాతికట్టడంతో నిర్మించిన బావిని పరిశీలించి ఎంతో పురాతన కాలం నుంచి ఏర్పడిన ఈబావిని ప్రత్యేక పర్యాటకంగా గుర్తించి అభివృద్ధి చేసేందుకు నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు తమపిల్లలు పాఠశాల వసతిలేక విద్యాభ్యాసానికి దూరంగా ఉన్నట్లు అంతేకాకుండా మారుమూల ప్రాంతంలో అడవిలో జీవిస్తున్నామని ఒక పాఠశాల గాని అంగన్వాడికేంద్రం లేదని రహదారి సౌకర్యంలేక పలుఇబ్బందులు పడుతున్నామని మీరైనా కనికరించి తమసమస్యలు పరిష్కరించాలని గ్రామస్తులు ఆర్డీవో ముందు వాపోయారు. పాఠశాల లేకపోవడం వల్ల పిల్లలను చదివించుకోలేక ఇబ్బందులు పడుతున్నామని పాఠశాలను మంజూరు చేయాలని ఆర్డీవోను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పాఠశాల ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈవిషయంపై కలెక్టరుగారికి నివేదిక అందజేసి పాఠశాల ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. అలాగే స్పెషల్ కేటగిరీ కింద ఆఫ్ లైన్ విధానంలో గ్రామంలో రేషన్ షాప్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు గ్రామంలో త్రీఫేస్ కరెంట్ లేకపోవడం వల్ల పొలాలన్నీ బీడుగా ఉన్నాయని కరెంటు సౌకర్యం కల్పిస్తే బోర్లు వేసుకొని పంటలు పండించుకుంటామని గ్రామస్తులు ఆర్డీవోకు విన్నవించుకోగా విద్యుత్ ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అలాగే గ్రామంలో అంగన్వాడీ భవనం మంజూరుకు ప్రతిపాదనలు పంపుతానని తెలిపారు అసంపూర్తిగా ఉన్న రోడ్డును తారు రోడ్డుగా నిర్మించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటి కొళాయి ఏర్పాటు చేసేందుకు కురిచేస్తానని హామీ ఇచ్చారు. మైలచర్ల గ్రామాన్ని మౌలిక వస్తువుల మీద ప్రత్యేక ప్రణాళిక తయారుచేసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జాన్‌ఇర్విన్ వెంట తహసీల్దార్ షేక్ నాగుల్ మీరా, హ్యూమన్ రైట్స్ ప్రతినిధి డాక్టర్ షేక్ గౌస్ బాషా, చెన్నపునాయునిపల్లె హెచ్‌ఎం షేక్ చాంద్ బాషా, దొర రంగస్వామి, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## గత 40 సంవత్సరాల నుండి పాపినేని పల్లె స్కూల్ రోడ్డు దుస్థితి

అర్ధవీడు, మేజర్‌న్యూస్: మండలం పాపినేనిపల్లె గ్రామంలో మసీద్ ప్రక్కన బజారులో అంతా మురికినీరు నిలబడి అసౌకర్యంగా వున్నది. ఆ దారి వెంట పాఠశాల పిల్లలు, గ్రామస్తులు, ఆ కాలనీ వాసులు బుడదలోనే నడుస్తూ ఇబ్బంది పడుతున్నారు. మురుగు నీరు నిల్వ ఉండడం వలన దోమలు విపరీతంగా పెరిగి అనారోగ్యం బారిన పడి జనాలు ఆసుపత్రుల వెంట తిరుగుతున్నారు. ఈ సమస్యకు పరిష్కారం వెంటనే చూపించవలసినదిగా గ్రామ ప్రజలు సంబంధిత అధికారులను కోరు తున్నారు.

## పోలీస్ పహారాలో చెత్త కుప్ప తొలగించిన అధికారులు





కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అందుబాటులో లేకపోవడంతో, కార్మికుల సమస్య నేటికీ పరిష్కారం కాకపోగా, రోడ్ల వెంబడి పేరుకుపోయిన చెత్తను పోలీస్ పహారాలో స్థానిక ఎంపీడీవో నరసింహారావు, ఇఓఆర్డి ఆదాం షఫీలు జెసిబి, ట్రాక్టర్ల సహాయంతో చెత్తను తొలగించి మురిగిపోయిన చెత్తతో ప్రజలకు ఏ విపత్తు జరుగుతుందో అన్న భయం నుంచి కొంత ఊరట కలిగించారు. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న టెండర్ కార్మికులు, క్లాప్ మిత్రాలు జూలై నెల మొదటి వారం నుండి తమకు 22 నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నామని అందుకే పనులకు స్వస్తి చెప్పి ధర్నాలకు దిగాల్సి వచ్చిందని పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించి తమ కుటుంబాలను ఆదుకోవాలని తెలియజేయడంతో డిపిఓ ఆదేశాల మేరకు స్థానిక అధికారులు చొరవ తీసుకొని క్లాప్ మిత్రులకు కొంతమేర వేతనాలు చెల్లించడం జరిగింది. టెండర్ కార్మికులకు వేతనాలు చెల్లించడానికి జనరల్ ఫండ్‌లో నిధులు ఏమీ లేకపోవడంతో నిధులు సమకూర్చుకొని వేతనాలు అందించే ప్రయత్నం చేయాలని ఆమె సూచించడం, లేనట్లయితే ముందుగానే సర్పంచి చొరవ తీసుకొని 10 నెలల వేతనాలను ముందుగా వారికి అందించి తర్వాత జనరల్ ఫండ్‌లో సమకూరిన తర్వాత వాటిని సర్దుబాటు చేసుకోవాలని సూచించారు. కానీ సర్పంచ్ నుంచి పూర్తిస్థాయి హామీ లేకపోవడం, అసలు గ్రామంలోనే అందుబాటులో లేకపోవడంతో తిరిగి కార్మికులు యధావిధిగా తమ నిరసనను తెలియజేస్తూ అధికారుల చుట్టూ, గ్రామపంచాయతీ కార్యాలయం చుట్టూ తిరుగుతూ తమ విన్నపాలను తెలియజేస్తున్నారు. కార్మికులు ఎవరు పని చేయకపోవడంతో, రోడ్ల వెంబడి చెత్త ఎక్కడికక్కడ పేరుకపోవటంతో శనివారం స్థానిక అధికారులు ప్రజారోగ్యానికి ఇబ్బంది కలుగుతుందనే ఉద్దేశంతో ఎస్సై మధుసూదనరావుకు సమాచారం అందించగా ఆయన ఆధ్వర్యంలో పోలీస్ పహారాలో చెత్తను తొలగించడం జరిగింది. కానీ నేటికీ తమ సమస్య పరిష్కారం కాకపోవడం, దీనికి ప్రధాన కారణం సర్పంచ్ అందుబాటులో లేకపోవడం, పట్టించుకోకపోవటమేనని తిరిగి గ్రామపంచాయతీ కార్యాలయం వెలుపట శనివారం నాడు టెంట్ వేసి తమ నిరసనను కొనసాగిస్తున్నామని, తమ సమస్య పరిష్కారం అయ్యేదాకా, తమను ఆదుకునేదాకా అవసరమైతే కుటుంబ సభ్యులతో మొత్తం కలిసి వచ్చి రోడ్డుపై బైఠాయించేదానికి తాము సిద్ధంగా ఉన్నామని స్థానిక విస్తరణ అధికారికి వినతిని అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆవులయ్య, అంజమ్మ, స్థానిక పోలీస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో తేళ్ల కిషోర్ మృతి



చీరాల, మేజర్‌న్యూస్: మండలంలోని విజయనగర్ కాలనీకు చెందిన తేళ్ల కిషోర్ (52) గుండెపోటుతో మృతి చెందారు. ఇంట్లో శుక్రవారం విధులు ముగించుకుని పడుకున్నారు. తెల్లవారు ఝామున ఊపిరి అందక అవస్థ పడుతుండటంతో కుటుంబ సభ్యులు చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. ఆ సమయంలో హాస్పిటల్ వైద్యులు పరీక్షలు చేసి చికిత్స ప్రారంభించేలోపు కిషోర్ తుదిశ్వాస విడిచారు. ఈక్రమంలో వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని కొద్దిసేపు మృతుని బంధవులు అగ్రహం వ్యక్తం చేశారు. దీంతో హాస్పిటల్ వద్ద ఆందోళన వాతావరణం నెలకొంది. ఉన్నతధికారుల చొరవతో వారు అక్కడ నుండి వెళ్లిపోయారు. మృతుడు కందుకూరు మండల కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు.

## ఉచిత కళ్లజోళ్ళు పంపిణీ



పంగులూరు, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ పంగులూరు ద్వారా వేలాది మందికి గత 18 సంవత్సరాలు కాలంలో శుక్లముల ఆపరేషన్లు ఉచితంగా చేయించి కళ్ళజోళ్ళు కూడా ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని క్యాంపు చైర్మన్ చిలుకూరి వీరరాఘవయ్య, అధ్యక్షులు షేక్ కాలేషావలి అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు ఆధ్వర్యంలో శనివారం 180 మందికి ఉచిత కళ్లద్దాలు పంపిణీ చేశారు. జూన్ నెల 27, 29, 30 తేదీలలో కంటి శుక్లముల ఆపరేషన్ చేయించుకున్న వారికి శనివారం పరీక్షలు చేసి ఉచితంగా కంటి అద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో క్యాంప్ చైర్మన్ చిలుకూరి వీరరాఘవయ్య, రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు అధ్యక్షులు షేక్ కాలేషా వలి మాట్లాడుతూ సమాజానికి అవసరమయ్యే ఎన్నో కార్యక్రమాలను రోటరీ ద్వారా నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో కూడా కార్యక్రమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. పెదకాకాని శంకర్ నేత్రాలయం వారి సహకారంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్దకాకాని శంకర్ కంటి వైద్య నిపుణులు డాక్టర్ యోగేష్ కుమార్, డాక్టర్ మువ్వా జాగృతి, డాక్టర్ ఇకగ్లూ కోమాలు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని క్యాంప్ చైర్మన్ చిలుకూరు వీర రాఘవయ్య, రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు అధ్యక్షుడు షేక్ కలిషావలి పర్యవేక్షించారు. కార్యక్రమంలో రోటరీ సభ్యులు బాచిన వెంకట రామారావు, రాయిని రామారావు, ఇమ్మడిశెట్టి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పెన్నులు, పలకలు పంపిణీ



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: వాసవి విజన్ క్లబ్ మండలంలోని రాయవరం మండల ప్రాథమిక స్కూల్‌లోని 124 మంది పిల్లలకు పలకలు, బలపాలు అయితా శ్రీనివాసరావు అండ్ సన్స్ వారి సహకారంతో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సెక్రటరి లింగం పూర్ణచంద్రరావు, రీజియన్ చైర్‌పర్సన్ పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గంగిశెట్టి కిరణ్ కుమార్, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు వెలుగూరి వెంకటేశ్వర్లు, ప్రెస్ రిపోర్టర్ వెల్లంపల్లి సుబ్బారావు, ప్రధానోపాధ్యాయులు యం.వెంకట సుబ్బయ్య, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు పువ్వాడి రాధాకృష్ణ వర్ధంతి



పామూరు, మేజర్‌న్యూస్: దివంగత నేత తెలుగుదేశం పార్టీ పామూరు మండల మాజీ అధ్యక్షులు పువ్వాడి రాధాకృష్ణ 11వ వర్ధంతి కార్యక్రమం నేడు ఉదయం టిడిపి కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు తెలిపారు. వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొని వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. రాజకీయాలలో తనదైన శైలిలో అరంగ్రేయటం చేసి జన్మభూమి మీద ఉండే మమకారంతో తన సొంత నిధులు కూడా పలు కార్యక్రమాలకు ఏర్పాటు చేసి తద్వారా ప్రజలలో విశేష గుర్తింపు పొంది చివరి వరకు ప్రజలకు అందించిన సేవలు అజరామం అని ఈ సందర్భంగా పలువురు గుర్తు చేసుకుంటున్నారు.

## ఘనంగా అబ్దుల్ కలాం వర్ధంతి వేడుక



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భారతదేశ రక్షణ రంగాన్ని అగ్రపథంలో నిలిపిన మహోన్నత వ్యక్తి మిసైల్ మ్యాన్ గా కీర్తింప బడిన మహనీయులు ఏపీజే అబ్దుల్ కలాం అని ఏపిఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ అన్నారు. శనివారం భారతరత్న అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలను భట్టిప్రోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో కార్యాలయ సూపరిండెంట్ జలజ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ కలాం రాష్ట్రపతి పదవికి వన్నె తెచ్చిన ఘనుడన్నారు.సమస్త ప్రపంచానికి ఆదర్శవంతుడుగా, నిరాడంబరుడైన క్షిపణి పితామహుడు చిరస్మరణీయులని ఆయన పేర్కొన్నారు. పలువురు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీసీలు కొలకలూరి రజిని కుమారి,కొండేపాటి సాంబయ్య,అకౌంటెంట్ బత్తుల శిరీష,మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది డ్వాక్రా మహిళలు, యానిమేటర్లు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి: డి.ఎస్.పి మురళీకృష్ణ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల చీరాల ప్రధాన రహదారిలోని పట్టణ సీఐ శ్రీనివాసులతో కలిసి హెల్మెట్ లేని వాహనదారులకు ప్రమాదాల నివారణ పై అవగాహన కల్పించారు హెల్మెట్ తప్పనిసరి అంటూ ద్విచక్ర వాహనదారులకు ఆదేశాలు జారీ చేశారు బాపట్ల డీఎస్పీ మురళీకృష్ణ. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదాల్లో హెల్మెట్ ధరించకపోవడంతో చాలామంది రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని హెల్మెట్ ధరించి వాహనం నడపటం వలన ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి తమ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు.

## పర్యావరణం పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత




చీరాల, మేజర్‌న్యూస్: పర్యావరణం పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని చీరాల మండలం ఎమ్ఐవోలు సుబ్రహ్మణ్యేశ్వరరావు, సుధారాణి వివరించారు. శనివారం విద్యాశాఖ కార్యాలయంలో శిక్షా సప్తాహ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో మొక్కలు నాటారు. అధికారులు మాట్లాడుతూ వివిధ కాలుష్య తీవ్రతతో ప్రజలు అనారోగాల బారిన పడుతున్నట్లు వివరించారు. అందరూ మొక్కలు నాటడం వలన ప్రశాంతమైన వాతావరణం ఉంటుందని చెప్పారు. కావున ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక కార్యక్రమం





రేపల్లే, మేజర్‌న్యూస్: మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించారు. పారిశుధ్య కార్యక్రమాల్లో భాగంగా కమిషనర్ పంచాయతీరాజ్ ఆదేశాల మేరకు ఈనెల 26వ తేదీ నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు మండలంలోని 28 గ్రామపంచాయతీలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. ప్రతి గ్రామపంచాయతీలో ప్రతిరోజు పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఈవోపీఆర్డి మల్లికార్జునరావు తెలిపారు. గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామంలోని రోడ్లు, డ్రైనేజీలు లను శుభ్రం చేశారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో రోడ్లు, మురుగు కాలువలను పరిశుభ్రత, పిచ్చి మొక్కల తొలగింపు, ప్రతిరోజు చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించడం, గ్రామపంచాయతీ పరిధిలో పన్నుల వసూలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని ఈఓపిఆర్డి మల్లికార్జునరావు తెలిపారు.

## అబ్దుల్ కలాంకు ఘన నివాళి



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాలలో యూనిట్ ఆధ్వర్యంలో భారత రత్న మిస్సైల్ మాన్ ఆఫ్ ఇండియా మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం వర్ధంతి సంధర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పించారు. కళాశాల నందలి అబ్దుల్ కలాం భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సి పాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య లు డాక్టర్ అబ్దుల్ కలాం గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. విద్యాసంస్థల టెక్నికల్ అడ్వై జర్, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, కార్యదర్శి ఆదిమూలపు విశాల్ నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు తమ సందేశంలో భారత అణు వైజ్ఞానిక రంగాన్ని, క్షిప ణుల పరిజ్ఞానాన్ని ఖండాంతరాలకు చాటిచెప్పిన మిస్సైల్ మ్యాన్, భారత మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాం అని ఆ మహానీయుని అడుగు జాడలలో నడవడానికి పునరంకితం అవ్వాలని పిలుపు నిచ్చారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, ఎన్ఎస్ఎస్ పిఓ సురేష్ కుమార్, ఎన్సిసి ఏఎన్ఓ అనీల్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక అధ్యపకేతర సిబ్బందితోపాటు ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా వాసవీ మాత ఆలయం శిలా స్థాపన



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నూతన ఆలయ నిర్మాణానికి శిలా స్థాపన కార్యక్రమాన్ని ఆర్య వైశ్యులు శనివారం శాస్త్రోక్తంగా అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద పండి తులు గణపతి పూజ, పుణ్యాహవాచనము, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాతకు సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం ఆషాడ మాసం సందర్భంగా గోరింటాకు పండుగను నిర్వహించారు. ఈ కార్యక్రమ పూజలు ఆలయ గౌరవాధ్యక్షులు,వాసవి సత్రం సముదాయం అధ్యక్షులు, దేవకి వెంకటేశ్వర్లు, దేవస్థానం అధ్యక్షులు దేవకిశ్రీని వాసు లు, కార్యదర్శి, ట్రెజరర్, బచ్చు రమేష్, కొలిపర్తి వెంకట స్వామిలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాళ్లాయపాలెం శైవ క్షేత్ర పీఠాధిపతి శివ స్వామి హాజ రయ్యారు. ఈ కార్యక్రమంలో పెద్దశెట్టి వెలుగూరి చంద్ర, టంగుటూరి గోవిందరావు, కోట కొండలు, నార్లపాటి మల్లికా ర్జున రావు, గుప్తా, వేమా సత్యనారాయణ, శ్రీరామాలయం యువజన సంఘం, వాసవి మహిళా సంఘం సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా సంఘం వారు సామూహిక లలితా సహస్రనామ పారాయణన్ని నిర్వహించారు. వేద పండితులు ఆర్.రమేష్ స్వామి, అజయ్ స్వామి పూజా కార్యక్రమాన్ని నిర్వహించి తీర్థ ప్రసాదాన్ని అందజేశారు.

## నిరుపేద కుటుంబాలకు లెట్స్ హెల్ప్ సంస్థ చేయూత



చీరాల, మేజర్‌న్యూస్: లెట్స్ హెల్ఫ్ ఆర్గనైజేషన్ చీరాల ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐ రామిశెట్టి దిలీప్ కుమార్ అనూష దంపతుల సహకారంతో చీరాల దండుబాటు కాలువ గట్టు పై నివాసముంటున్న 30 నిరుపేద కుటుంబాలకు సోలార్ లైట్లు, దుప్పట్లు, చాపలు నిత్యవసర సరుకులు అందజే శారు.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి కనపర్తి కిరణ్ కుమార్ మాట్లాడుతూ 5ఏళ్లగా చీరాలలో పేద,దివ్యాంగ ప్రజలకు సంస్థ తరుపున సేవా కార్యక్రమాలు జరుపుతున్నా మ్మ న్నారు. నిరుపేద కుటుంబాలకు చేయూత అందించేం దు కు ఈ సంస్థ నెలకొల్పబడిందన్నారు. భవిష్యత్‌లో కుడా మరి న్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో డేవిడ్, సాంబయ్య, దయాకర్, శివపూర్ణ, నిస్సి, గ్రేస్ బాబు, రాజు, కుమార్, గోపి, భాస్కర్, ప్రకాష్ తది తరులు పాల్గొన్నారు.

## జనసేన సభ్యత్వం నమోదు ప్రారంభం



పామూరు, మేజర్‌న్యూస్: జనసేన క్రియాశీలక సభ్యత్వ మహాయజ్ఞ కార్యక్రమాన్ని జనసేన నియోజకవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ వరికూటి నాగరాజు ఆదేశాల మేరకు శనివారం ప్రారంభించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన 4వ విడత సభ్యత్వ నమోదులో భాగంగా పట్టణంలోని కార్ స్టాండ్‌లోని డ్రైవర్ సోదరులకు జనసేన కనిగిరి నియోజకవర్గ సీనియర్ నాయకులు షేక్ సంధాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సభ్యులుగా భాగస్వాములై మిగిలిన వారితో కూడా సభ్యత నమోదు చేయించాలన్నారు. జనసేన సభ్యత్వం తీసుకోవడం వల్ల ఐదు లక్షలు ప్రమాద బీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ కమిటీ కార్యదర్శి రామిశెట్టి సునీల్ కుమార్, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డయేరియాపై అవగాహన ర్యాలీ



కనిగిరి, మేజర్‌న్యూస్: అతి సారవ్యాధి నియంత్రణ మాసోత్సవాలు సందర్భంగా కనిగిరి పట్టణంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య, మెప్మా, మున్సిపాలిటీ సిబ్బంది శనివారం డయేరియాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ప్రజలు సీజనల్ వ్యాధులు బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది పట్టణంలోని ఇంటింటికి వెళ్లి సీజనల్ వ్యాధులపై సర్వే చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ప్రసాదు, ఆర్ఐ ప్రదీప్, వైద్య ఆరోగ్య, మెప్మా, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత



కర్లపాలెం,మేజర్‌న్యూస్: పర్యావరణంను పరిరక్షించడం కోసం మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని యూనియన్ బాంక్ మేనేజర్ కేసాని మనసా ఎట్రావారిపాలెం గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి అన్నారు. ఎట్రావారిపాలెం లోని హై వెండ్ హై స్కూల్ యందు యూనియన్ బ్యాంక్ వారు "తల్లి కోసం ఒక చెట్టు" అనే కార్పొరేట్ సామాజిక భాధ్యత కార్యక్రమ ంలో భాగంగా 350 మొక్కలను శనివారం నాటే కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నామన వెంకట శివన్నారాయన మాట్లాడుతూ పర్యావరణ హితం కోసం అందరు సుస్థిరభివృద్ధి దిశగా అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఎం శ్రీనివాసులురెడ్డి, హై వెండ్ హైస్కూల్ ఛైర్మన్ పెదమల్లు ఉదయచంద్రరారావు, ఎం డి సాయిమహేంద్రబాబు ,డైరెక్టర్ చాందిని ,చీరాల శ్రీనివాసరెడ్డి ,యూనియన్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాలయ్య కుమారుడు వివాహ వేడుకలో టీడీపీ నేతలు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నల్లగండ్ల గ్రామానికి చెందిన పాస్టర్ వేసెపోగు బాలయ్య కుమారుడు చిట్టి వివాహం శనివారం ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో మండల పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి, గాయం రామిరెడ్డి, తొట్టిచింతల సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి, గాయం తిరుపాల్ రెడ్డి, సుమిత్ర తిరుపతిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, పరిసపోగు యేసయ్య, మారం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కత్తి కిషోర్, కత్తి తిరుపాల్, కత్తి అజయ్, బలసాని కోటయ్య, వేశపోగు రాజేష్, కొటికల బాదుర్ల, కార్యకర్తలు, నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## గుండెపోటుతో ఏబీఎం కాలనీలో వ్యక్తి మృతి



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల ఏబీఎన్ కాలనీకి చెందిన కటికల చిన్ని బాబు (45) స్థానికంగా ఎస్సీ కాలనీలో నివాసముంటూ కూలి పని ద్వారా తన జీవనాన్ని సాగిస్తూ తన కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఈ క్రమంలో తుమ్మ కర్ర నరికేందుకు వెళ్లి ఇంటికి తిరిగి రాగానే అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ క్రమంలో పెద్ద దోర్నాల ప్రభుత్వ వైద్యులు చికిత్స అందిస్తున్న క్రమంలో గుండెపోటుతో చిన్ని బాబు మృతి చెందారు.

## పాడి రైతులకు జొన్నలు పంపిణీ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హనుమంతా పురం సచివాలయం పరిధిలోని రైతు సేవా కేంద్రంలో ఏహెచ్ఏ రమేష్ పశుసంవర్ధక శాఖ అధికారి ఆధ్వర్యంలో పశు గ్రసం జొన్నవిత్తనాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వీఆర్వో సుబ్బయ్య, టీడీపీ నాయకులు యలనాటి చిన్న కోటయ్య, సలికినీడీ రాజేష్, నాగూరి కోటయ్య, పులిమి హరి శెట్టి, దేవసహాయం, కుమ్మరి పాపయ్య, జెట్టిబాయిన వెంకటేశ్వర్లు, జుటికే సుబ్బయ్య, యలనాటి బలరాం, జూటికే రోజేష్, పాదిలి లక్ష్మయ్య, పాడి రైతులు పాల్గొన్నారు.

## మొగులూరులో పారిశుద్ధ్య పనులు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మొగులూరు పంచాయితీలో ఎంపీడీవో సిహెచ్ రామచంద్రరావు ఆదేశాల మేరకు పంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో శనివారం పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. కాలువల్లో పూడికతీత పనులు చేపట్టారు. వర్షాకాలంలో డయేరియా, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ టిడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# 6వ రోజు ఛాత్రోపాధ్యాయులకు శిక్షాసప్తాహ్



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా విద్యా శిక్షణ సంస్థ, మైనంపాడు నందు ఛాత్రోపాధ్యాయులకు శిక్షా సప్తాహ్ ఆరవ రోజు కార్యక్రమంలో భాగంగా 'ఎకో క్లబ్స్ ఫర్ మిషన్ లైఫ్ డే'ను ఏర్పాటు చేయడం జరిగినది. ఇందులో భాగంగా చాత్రోపాధ్యాయులచే పర్యావరణ ప్రతిజ్ఞను చేయించడం జరిగినది. అలాగే సంస్థ ఇంచార్జి ప్రిన్సిపాల్ సామా సుబ్బారావు సమక్షంలో చాత్రోపాధ్యాయులతో ఎకో క్లబ్‌ను ఏర్పాటు చేయడం జరిగినది. ఇందులో ఆరు సబ్ థీమ్స్‌తో ఒక్కొక్క థీమ్ కు ఒక్కొక్క లీడర్ను ఏర్పాటు చేయడం జరిగింది. దీనిని ఉద్దేశించి సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని ప్రేమించాలని అది చెట్లను పెంచడం ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని తెలియజేయడం జరిగింది. ఇందులో భాగంగానే "అమ్మ పేరుతో ఒక మొక్క" అనే కాన్సెప్ట్ తో డైట్, మైనంపాడు నందు మొక్కలు నాటించడం జరిగినది. ఈ మొక్కలను "ఫౌండేషన్ బర్డ్స్" అనే స్వచ్ఛంద సంస్థకు సంబంధించిన ఎన్.మాల్యాద్రి సంస్థకు సరఫరా చేయడం జరిగినది. మొక్కలను సరఫరా చేసినందుకుగాను వారికి సంస్థ తరపున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది. ఇలాగే ముున్ముందు కూడా తమ సంస్థకు సహకరించాలని కోరడం జరిగినది. అనంతరం పర్యావరణంపై ఛాత్రోపాధ్యాయులతో డిబేట్ కార్యక్రమాలు, పెయింటింగ్ పోటీలు నిర్వహించడం జరిగినది. అలాగే పర్యావరణ ప్లకార్డులను ప్రదర్శించడం జరిగినది. తదుపరి సంస్థలోని అధ్యాపకులు ఆర్.శ్రీనివాసులు, ఎమ్.రవీంద్ర ప్రసాద్ చాత్రోపాధ్యాయులనుద్దేశించి ప్రసంగించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సంస్థలోని అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఛాత్రోపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులు హ్యాండ్ వాష్ తప్పనిసరి: షేక్ షరీఫ్



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: పరిసరాల పరిశుభ్రత తప్పనిసరిగా పాటిస్తే ఎటువంటి రోగాలు శోకవు అంటూ ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ వెల్లడించారు. శనివారం మండల పరిధిలోని వావిలేటిపాడు గ్రామంలో అంబేద్కర్ నగర్ పరిధిలో ఉన్న జనరల్ పాఠశాలలో అంగన్వాడి కేంద్రం పిల్లలతో హ్యాండ్ వాష్ డే కార్యక్రమం ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ మాట్లాడుతూ భోజనం ముందు భోజనం తర్వాత తప్పనిసరిగా పిల్లలచే హ్యాండ్ వాష్ తప్పనిసరిగా చేయించాలని అంగన్వాడీ కార్యకర్తలకు ఆయాలకు సూచించారు పాఠశాల ఆవరణలో పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజన సదుపాయం కల్పించాలన్నారు. ఆరోగ్యం పట్ల అందుబాటులో ఉన్న ఆరోగ్య కార్యకర్తలకు సమాచారం అందించాలన్నారు. ప్రధానంగా పాఠశాల మౌలిక సదుపాయాలు వాటిపై అవ గాహన విద్యార్థులకు సూచనలు ఇవ్వడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త సుజాత పాల్గొన్నారు.

## భూసార పరీక్షలు ఫలితాలు అనుసరించి మాత్రమే ఎరువులు చేసుకోవాలి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: భూసార పరీక్ష ఫలితాలను అనుసరించి మాత్రమే ఎరువులు చేసుకునేలా రైతులు అవగాహన చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు పేర్కొన్నారు. రైతు సేవా కేంద్రంలో పనిచేసే గ్రామ వ్యవసాయ ఉధ్యాన శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల వ్యవసాయ శాఖ అధికారి డి.యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ గ్రామాల వారీగా పంట సాగు హక్కుదారుల పత్రాలకు సంబంధించి ఎన్ని దరఖాస్తులు ఇప్పటివరకు వచ్చినాయని ఎన్ని గ్రామాల రెవిన్యూ అధికారులను వచ్చారని కొంతమంది కార్డులు తీసుకున్న వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉన్న ప్రతి పౌరుడు రైతుకు కచ్చితంగా సిసిఆర్సి కార్డులు ఇచ్చేలా పనిచేయాలని గ్రామ సహాయకులు బ్యాంక్ మేనేజర్లు ఇచ్చిన వారి పంట రుణాలు చూడాలని పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల కుమారి మండల వ్యవసాయ శాఖ అధికారి డి.యుగంధర్ రెడ్డి పాల్గొన్నారు.

## నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా శిక్షణా సర్టిఫికెట్ల ప్రధానం



పొదిలి, మేజర్‌న్యూస్: ఏపీ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఏపీ ఎస్ ఎస్ డి సి మరియు నాంది ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పొదిలి శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల కు చెందిన 43 మంది విద్యార్థులకు శిక్షణ తరగతులు పూర్తయ్యాయి. ట్రాన్స్ఫరబుల్ కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ , సాఫ్ట్ స్కిల్స్ ఇంటర్వ్యూ లైఫ్ స్కిల్స్ శిక్షణ నిర్వహించారు. శనివారం సర్టిఫికెట్స్ మరియు కోర్సు మెటీరియల్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా లిడిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ జె.రవితేజ, కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ కె.వి రమణ రెడ్డి, కళాశాల డైరెక్టర్ వై.వేం కటేశ్వరరావు, మరియు కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్రీనివాస రెడ్డి లు పాల్గొని వారి చేతులు మీదుగా సర్టిఫికెట్స్ మరి యు కోర్స్ మెటీరియల్స్ అందజేశారు.డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ రవితేజ మాట్లాడుతూ ఏపీ ఎస్ ఎస్ డి సి ద్వారా ప్రస్తుత కంపెనీ లకు అనుగుణంగా శిక్షణ రూపకల్పన చేసి తరగతులు నిర్వహిస్తున్నామని.ఇలాంటివి అందరూ స్టూడెంట్స్ సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని చెప్పారు. కళాశాల సెక్రటరీ,కరస్పాండెంట్ కె.వి రమణ రెడ్డి మాట్లాడుతు ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో విద్యార్థులందరికి కమ్యూనికేషన్ స్కిల్స్ చాలా ముఖ్యమని చెప్పారు. కళాశాల డైరెక్టర్ వై.వేంకటేశ్వర రావు మాట్లాడుతు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా జరిగే ట్రైనింగ్ అందరు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో . ప్రిన్సిపాల్ శ్రీనివాస రెడ్డి, నాంది ఫౌండేషన్ ట్రైనర్ అయేషా కె.సాయి ప్రణీత నాన్ టెక్నికల్ ఆఫీసర్ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలి



దర్శి, మేజర్‌న్యూస్: పర్యావరణ పరిరక్షణ కు ప్రతి ఒక్కరు తోడ్పడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి విద్యార్థి న్యేపుణ్యం పెంపొదించుకోవాలని కొత్త పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్.ఎం. ఎస్.కిరణ్ కుమారి అన్నారు. శిక్షా సప్తహ ఆరవ రోజు కార్యక్రమం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపల్లి పాఠశాల నందు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది. పాఠశాలలో ఎకో క్లబ్ కమిటీ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎస్ కిరణ్ కుమారి, పేరెంట్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు జనార్దన్ రెడ్డి,పి కృష్ణారావు, ఎన్ తిరుపతిరావు, రెడ్డి నాయక్, రంగయ్య, కోటేశ్వరరావులు పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయంలో చంద్రబాబు, పవన్ చిత్రపటాలు



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని దూబగుంట గ్రామ సచివాలయంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలను దూబగుంట ఐ టీడీపీ కోఆర్డినేటర్ దయిండే హనుమంతరావు శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ పాల్గొన్నారు.

## ఆంధ్ర కేసరి విశ్వావిద్యాలయం నూతన ఇంచార్జీ ఉపకులపతి డా.డి.వి.ఆర్ మూర్తిని మర్యాద పూర్వకంగా కలిసిన బిట్స్ యజమాన్యం

పొదిలి,మేజర్‌న్యూస్ : బెల్లంకొండ విద్యా సంస్థలు యాజమాన్యం డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, బెల్లంకొండ విజయలక్ష్మి , మద్దుల శ్రీనివాసులు శనివారం పూలగుచ్చం అందజేసి మర్యాదపూర్వాకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.తదుపరి విద్యా సంబంధిత ఆచరణాత్మక, వ్యావహారిక, నైపుణ్యాభివృద్ధి తదితర అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు.



## 732 పొగాకు బేళ్ళకు విక్రయాలు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పేర్నమిట్ట పరిధిలోని ఒంగోలు 1వ పొగాకు వేలం కేంద్రంలో శనివారం జరిగిన పొగాకు వేలంలో 732 పొగాకు బేళ్ళకు విక్రయాలు జరిగినవి. చిలంకూరు క్లస్టర్ పరిధిలోని 856 పొగాకు బేళ్లను వేలానికి అనుమతించారు. వివిధ కారణా లతో 126 పొగాకు బేళ్లను తిరస్కరించారు. పొగాకు కిలో ఒకటికి అత్యధిక ధర రూ.358లు, కనీస ధర రూ.205 లభించినది. సరాసరి ధర కిలో ఒకటికి రూ.309.65 పైసల్ లభించాయి. వేలంలో 26 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. వేలాన్ని నిర్వహణ అధికారి ఎం.రవికాంత్ పర్యవేక్షించారు.

## కార్గిల్ యుద్ధ వీరుల త్యాగాలను స్మరించుకుందాం

### – జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా –

ఒంగోలు, మేజర్‌న్యూస్ : 25వ కార్గిల్ వార్షికోత్సవం సందర్భంగా యుద్ధ వీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ఘన నివాళి అర్పించారు. కార్గిల్ యుద్ధంలో మరణించిన పి. శ్రీనివాసరావు వారి భార్య పి. రాజేశ్వరి, క్షతగాత్రులు పిహెచ్ కృపావలి, యం. జాన్సన్, జేడబ్ల్యువో డివి రామయ్యలను కలెక్టర్ సన్మానించారు. జిల్లాకు చెందిన మాజీ సైనికులకు, వితంతువులకు కార్గిల్‌లో విజయ దివాస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక్ సంక్షేమాధికారి యం. రజని కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా కేంద్ర గ్రంథాలయానికి ఏపీ గవర్నమెంట్ టెస్ట్ బుక్స్ ప్రెస్ డైరెక్టర్ మంగళగిరి రవీంద్రనాథ్‌రెడ్డి సహకారంతో ప్రకాశం జిల్లా టెస్ట్ బుక్స్ మేనేజర్ శివాజీ, ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి డైరెక్టర్ వారిని అడిగిన వెంటనే 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు గల గవర్నమెంట్ పుస్తకాలు ఐదు సెట్స్ టెట్, డీఎస్సీ చదువుకొను విద్యార్థుల ఉపయోగార్థం పంపియున్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రేడ్-3 గ్రంథపాలకురాలుగా పనిచేయుచున్న కాళహస్తి సంపూర్ణ మెగా డిఎస్సికి పోటీ పరీక్షలకు సంసిద్ధమవుతున్న విద్యార్థుల కోరిన డీఎస్సీ మెటీరియల్ ఆరు పుస్తకాలు కొనుగోలు చేసి విద్యార్థులకు అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా వారికి కూడా ధన్యవాదాలు తెలిపారు. తదుపరి విజ్ఞానంతో ప్రపంచాన్ని మార్చిన భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం 9వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపగ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి, గ్రంథాలయ సిబ్బంది కె.సంపూర్ణమ్మ, డి.సందీప్, జి.శాంసన్, టి.కృష్ణ వేణి, యం.శివకుమారి, యస్.అనిల్ బాబు, వై.మృదుల్ కుమార్, పాఠకులు పాల్గొన్నారు.

## ఆంధ్రకేసరి యూనివర్సిటీ అభివృద్ధికి చర్యలు చేపట్టండి



ఒంగోలు, మేజర్‌న్యూస్: చాలా కాలం తర్వాత ప్రకాశం జిల్లాకి యూనివర్సిటీ మంజూరు చేశారని, త్వరితగతిన దాని అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రాజశేఖర్ ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ డి.వి.ఆర్ మూర్తికి వినతిపత్రం సమర్పించారు. రాజశేఖర్ మాట్లాడుతూ యూనివర్సిటీలో చాలా కాలం నుంచి పనిచేస్తున్న సిబ్బందిని పర్మినెంట్ చేయాలన్నారు. అదేవిధంగా యూనివర్సిటీకి అటాచ్మెంట్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలన్నారు. యూనివర్సిటీకి అనుసంధానంగా ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల, లా కళాశాలను ఈవిద్యా సంవత్సరం నుంచి ప్రారంభించాల న్నారు. జిల్లా కేంద్రానికి మార్కాపురం 100కిలోమీటర్ల దూరంలో ఉన్నందున మార్కాపురం కేంద్రంలో యూనివర్సిటీ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. యూనివర్సిటీ అభివృద్ధి విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకొని 100 కోట్లు నిధులు కేటాయించాలన్నారు. అలాగే కేంద్ర బడ్జెట్లో ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాగా గుర్తించినందున అధికంగా నిధులు విడుదల చేయాలన్నారు. యూనివర్సిటీలో అన్ని సబ్జెక్టులకు ప్రొఫెసర్ స్థాయిలో పోస్టులను భర్తీ చేయాలని కోరారు. వైస్ ఛాన్సలర్ స్పందిస్తూ అన్ని విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిడియస్‌యు నాయకులు శ్యాం, అన్వేష్, లక్ష్మణ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం నుంచే నిధులు రాబట్టుకోవాలి

### అప్పులున్నాయనే సాకుతో పన్నులు పెంచొద్దు
### శ్వేతపత్రాలపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు




ఒంగోలు, మేజర్‌న్యూస్ : అసెంబ్లీలో విడుదల చేసిన శ్వేతపత్రాలను చూస్తే రాష్ట్రఖజానా ఖాళీ అయిందనే భావన కలుగుతోందని, అప్పులున్నాయనే సాకుతో ప్రజలపై భారాలు వేయడం, పన్నులు పెంచడం వంటివి చేయవద్దని సిపిఎం రాష్ట్రకార్యదర్శి వి. శ్రీనివాసరావు సూచించారు. శనివారం నాడు ఒంగోలు సుందరయ్యభవన్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో అసెంబ్లీలో విడుదల చేసిన శ్వేతపత్రాలపై మాట్లాడారు. రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని సిఎం చంద్రబాబు చెబుతున్నారని గుర్తు చేస్తూ పరిస్థితి చూస్తుంటే భవిష్యత్‌లో ఏమీ చేయలేమని సర్దుకుపోవాలనే భావన కూడా కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. ఆర్థిక లోటు భర్తీకి ఏం చేస్తారనేది స్పష్టత లేదన్నారు. రాష్ట్రానికి కావాల్సిన నిధులను కేంద్రం నుంచే రాబట్టుకోవాలని కోరారు. ప్రభుత్వం అప్పులుపాల్కైనా పర్వాలేదని ప్రజలను అప్పులపాలు చేయరాదన్నారు. ఇప్పటికే తలసరిఅప్పు ఒక్కొక్కరిపై రూ. 1.62లక్షలు ఉందన్నారు.ఈ తరుణంలో ఆదాయాలు,ఆర్థిక పరిస్థితులు ఎలా పెంచుకోవాలో ఆలోచించాలన్నారు.శ్వేతపత్రాల్లో ఖజానాఖాళీ అవటం పై రాజకీయంగా విమర్శలు చేశారే తప్ప ఆర్థికలోటును పూడ్చుకునేందుకు చేపట్టే ప్రత్యామ్నాయచర్యలు ఏమీకనిపించలేదన్నారు. పాక్షికసత్యాలుగా ఉన్నాయని వెల్లడించారు. గతంలో ప్రకటించిన జిల్లాలకు రూ.50కోట్లు చాలా తక్కువగా ఉన్నాయని, మూడేళ్లనుంచీ అవి కూడా లేవన్నారు. రాష్ట్రంలో పోర్టులు, సహజవనరులను అదానీకి అప్పగించారని వారినుంచి తిరిగి రాట్టుకోవాలన్నారు. వారిపై భారీగా పన్నులు వేయాలన్నారు.ఇక విద్యుత్ శాఖ ట్రూఅప్‌ఛార్జీల పేరుతో రూ.17వేల కోట్లు వినియోగదారులపై వేయాలని అప్పీల్ చేసిందన్నారు. వీటిని రద్దు చేయాలన్నారు.శ్వేతపత్రంలో ఈ విషయంపై స్పష్టత లేదన్నారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు విషయానికి వస్తే అంతా అరాచకంగా ఉందన్నారు. ప్రజాఉద్యమాలపై అణచివేతలు కొనసాగాయన్నారు. చట్టవిరుద్ధంగా వ్యవహరించిన పోలీసుఅధికారులపై విచారణ చేపట్టాలన్నారు. చట్టాన్ని అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజాఉద్యమాలపై అణచివేతలు లేకుండా చూడాలన్నారు. ఉద్యమకారులపై అక్రమ కేసులు ఎత్తేయాలన్నారు. ఇసుక మద్యం మాఫియాగాళ్లను వదిలేసి ప్రజలకోసం పోరాటాలు, ఉద్యమాలు చేసే పార్టీలు, నేతలపైకేసులు పెట్టడం సరికాదన్నారు. ఐదేళ్లలో ఉద్యమకారుల పై పెట్టిన కేసులు ఎత్తేయాలని కోరారు.రాజధాని అమరావతి. పోలవరం, వెనుకబడిన జిల్లాలకు ఐదేళ్లలో ఎంతమేరకు చేయగలమనే దానిపైనే ప్రణాళికలు రూపొందించుకోవాలని కోరారు. వెనుకబడిన జిల్లాలపైనా శ్వేతపత్రాలు విడుదల చేయాలని సూచించారు. సిపిఎం జిల్లా రాజకీయ శిక్షణా తరగతులు శనివారం సుందరయ్య భవనంలో ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా సిపిఎం పతాకాన్ని సుందరయ్య భవనం ఆవరణంలో ఆవిష్కరించారు. పథకాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జాలా అంజయ్య ఆవిష్కరించారు. అనంతరం సుందరయ్య భవన్ మీటింగ్ హాల్లో జరిగిన తరగతులలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పార్టీ నిర్మాణం అంశంపై మాట్లాడారు. జిల్లాలో బలమైన పార్టీ నిర్మాణానికి, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. తరగతులకు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్కే మాబు ప్రిన్సిపల్‌గా వ్యవహరించారు. విలేకర్ల సమావేశంలో జిల్లా కార్యదర్శి సయ్యద్‌హనీఫ్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ కె మాబు జీవీకొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, కంకణాల ఆంజనేయులు పాల్గొన్నారు. పార్టీ రాజకీయ శిక్షణ తరగతులలో పార్టీ మండల పట్టణ కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏకోపాధ్యాయ పాఠశాలకు రెండో ఉపాధ్యాయులను నియమించాలి

### డిఈవో సుభద్రకు బిటిఎ నేతలు వినతి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా పరిధిలో ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యలపై జిల్లా విద్యాశాఖ అధికారి డి. సుభద్రని టీచర్స్ అసోసియేషన్ నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. జిల్లాలో అనేక పాఠశాలలు ఏకో ఉపాధ్యాయ పాఠశాలలుగా నడుస్తున్నాయని ఒకే ఉపాధ్యాయుడు అడ్మిషన్‌లు పూర్తి చేస్తూ విద్యార్థులకు పాఠాలు బోధించడం చాలా కష్టంగా ఉందని పాఠశాలలో రోలు 20 కి పైన ఉన్న చోట రెండో ఉపాధ్యాయుని నియమించాలని అదేవిధంగా ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్లు లేని చోట ఉపాధ్యాయులను నియమించాలని డీఈవోని కోరారు. జిల్లాలో చాలామంది ఉపాధ్యాయులు రెగ్యులరైజేషన్ జరగలేదని యాంటిసిడెంట్ రిపోర్టులు వచ్చినవారికి కూడా కనిపించట్లేదు అంటున్నారని వాటిపై విచారణ జరపాలని కోరడం జరిగింది. అంతర్ జిల్లా బదిలీల్లో వచ్చి పదోన్నతి పొందిన వారికి ఎస్జీటీ క్యాడర్‌లోను స్కూల్ అసిస్టెంట్ కేడర్లోను రెగ్యులరైజేషన్,ప్రొబేషన్ డిక్లరేషన్ చేయాలని కోరడం జరిగింది. ఉపాధ్యాయులకు ఎదురయ్యే ఆన్లైన్ సమస్యలపై మండలానికి ఒక రిసోర్స్ పర్సన్ను కేటాయించాలని, ఉపాధ్యాయులకు యాప్స్ భారం తగ్గించాలని కోరడం జరిగింది. కార్యాలయంలో మెడికల్ రియంబర్స్మెంట్స్ బిల్లులు పూర్తి చేయాలని కోరడం జరిగింది. అన్ని సమస్యలపై జిల్లా విద్యాశాఖ అధికారి సానుకూలంగా స్పందించారు. చర్చల్లో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పర్రె వెంకట్రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పారాబత్తిన జాల రామయ్య రాష్ట్ర కార్యదర్శి మద్దిరాల శరత్ చంద్రబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏల్చూరి మాధవరావు, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు కర్ర దేవా సహాయం పాల్గొన్నారు.

## నిగ్గు తేలుస్తాం:ఒమ్మెవరం గ్రామస్థులకు ఏపీఎం హామీ



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఒమ్మెవరం గ్రామంలో పొదపు గ్రూపు మహిళల సొమ్ము స్వాహాపై త్వరలోనే నిగ్గు తేలుస్తామని డీఆర్డీఏ ఏపీఎం హనుమంతరావు హామీ ఇచ్చారు. శనివారం ఆయన గ్రామంలోని పొదుపు మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో గత వీవోఏ కోట అనిత, ఆమె కుమారులు వంశీకృష్ణ, నితిన్ లు నేతృత్వంలో రూ.30 లక్షలపైన అవినీతి జరిగిందన్నారు. దీనిపై మరో వారం ఉన్నతాధికారులతో కమిటీని ఏర్పాటు చేయించి నిగ్గు తేలుస్తామన్నారు. దీనిపై ఇప్పటికే కేసు నమోదై ఉందని పోలీసుశాఖ సహకారం కూడా తీసుకుంటామన్నారు. అదే విధంగా గ్రామంలోని పొదుపు మహిళలందరూ లోకస్ యాప్లో వారి పొదుపు గ్రూపును రిజిస్టర్ చేసుకోవాలన్నారు. తద్వారా ప్రభుత్వం నుంచి వారికి రావాల్సిన ప్రోత్సాహకాలు అందుతాయన్నారు. దీనిపై ఎలాంటి అపోహలు వద్దన్నారు. ఆయన వెంట సీసీ కవిత, గ్రామంలోని పొదుపు మహిళలు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థులకు కిట్లు పంపిణీ

శనివారం స్థానిక కెజిబివి ఇంటర్మీడియట్ విద్యార్థినులకు రాష్ట్రప్రభుత్వం అందించిన విద్యాకిట్లును ఎంఇఓ ఆర్.కొండారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటు బుక్స్, బ్యాగులు అందిస్తున్నట్లు విద్యార్థినులు కష్టపడి చదివి ఉన్నతస్థాయిలో రాణించాలని ప్రభుత్వానికి పాఠశాలకు ఉపాధ్యాయులకు మంచిపేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ, స్పెషలాఫీసర్, సిబ్బంది పాల్గొన్నారు.

